The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥ చందా రూ ౬-౦-౦
అర్ధ ,, ,, ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn. THURSDAY 22-11-1934

ప్రాతపత్రికకు
వెల ప్రత్యేకము

103490

సంపుటము ౯ } శా.శ. ౧౮౫౬ శ్రీభావనామసం॥ కార్తీక బ॥ ౧ గురువారము ౧౭-౨-౧౩౪౪ ఫ. { సంచిక ౮౩

ఆంధ్రమహాసభ చిత్తునియమావళి.

కొన్ని సూచనలు.

గోలకొండపత్రిక (౨౯)సంచికయందు నిజాంరాష్ట్రాంధ్ర మహాసభయొక్క చిత్తునియమావళి గాంచు భాగ్యము కలిగినది (పబ్లిక్) ప్రాయముగను ప్రకటించినందున నాకుతోచిన కొన్నివిషయములను బయలుపరచుచున్నాను.

విషయనిర్ణయసభ

విషయనిర్ణయసభకు (౨౫) మంది ప్రతినిధులు నిర్ధారయింపబడినారు కాని వీరు యెవరిచే నెన్నుకొనబడుదురో తెలుపలేదు. మహాసభా ప్రతినిధులచే ఎన్నుకొనబడెదరా? లేక అధ్యక్షులే నియమించెదరా? ఇది విశదపరచు ఆవశ్యకమై యున్నది. ఇంతియేకాక అధ్యక్షులు ౧ మంది ప్రతినిధుల పేర్కొనుటవి గలదు. ఇది బాగుగాలేదు. బ్రిటిషిండియాలోని ఆంధ్రమహాసభలవలె యీ నామినేటెడు సభ్యులెందుకు? యీపద్ధతి ప్రకారముగా స్థానములు జిల్లాలవారికిని ఆ స్థానములు ఇతరజిల్లాలవారికి ఒసగుట శ్రేయస్కరము. పెక్కుమహాసభలకు స్థాయిసంఘమే విషయనిర్ణయసభగా యేర్పడును కదా! అట్టిచో స్థాయిసంఘసభ్యులుకూడ విషయనిర్ణయ సభ్యులుగా నుందురా లేదా తెలిసికొనవలసి యున్నది.

స్థాయిసంఘము

ఈసంఘముయొక్క మొత్తము సభాసదులసంఖ్య ౧౫ నిర్ణయింపబడినది ఇందు ౫గురు అధికారులు స్థాయిసంఘ సభాసదులలో మూడవపాలువచ్చినచో సభాకార్యము జరుపవచ్చునని కలదు. ఈప్రకారము చూచిన అధికారులగు ఐదుగురువచ్చినచో సభజరుపవచ్చునుకదా! అందువలన సభ్యుల అవసరమే యుండదు. ప్రస్తుత సరియైనకోరం కావలెనన్న కోరంసంఖ్యయైనను హెచ్చించవలయును. లేదా అధికారులసంఖ్యయైనను తగ్గించవలయును. మహాసభకు ఈసాధ్యము వి అవసరమేలకో తెలియకున్నది. కార్యదర్శులలో ఒకరికి మాత్రమే ఓటింగ్ అధికారమివ్వవలయును సభ్యులు మొత్తము ౧౦ మందిలో ౪ మంది వచ్చితీరవలయును ఈవిధముగ ౩ రు అధికారులు, ౪ గురు సభ్యులు సభాచర్య నడుపుటకై అవసరమని తలచుచున్నాను లేనిచో అధికారుల ప్రాముఖ్యముపైననే వ్యవహారము నడుచుటలో సందియములేదు.

స్థాయిసంఘసభ్యులెవరిచే నియమింపబడుదురు? అధ్యక్షుడే నియమించునా లేక మహాసభాప్రతినిధులా? దీనివివరము కూడ నుండవలయును

అధ్యక్షుని ఎన్నిక

మహాసభాధ్యక్షుని ఎన్నికగూర్చి నియమావళిలో నేమియులేదు ఈముఖ్యవిషయమునుగూర్చియే నియమములేకుండుట విచారకరము. ఇంతవరకు ప్రధానకార్యదర్శిగారు సూచించినవారే అధ్యక్షులగుచున్నారని రాష్ట్రములో పలువురు విద్యార్థులు భావించుచున్నారు దీనివలన అసమ్మతికూడ కలుగుచున్నది. కనుక అధ్యక్షుని ఎన్నికగూర్చినియమము నుండి తీరవలయును

౪—౨—౪౪ గంగరాజు రఘునాథరావు

తృతీయాంధ్ర మహాసభ

ఖమ్మంమెట్టు వర్తకుల కర్తవ్యము

ఎంతకాలము శ్రీరంగపట్టణ కొల్హాపురములందు జరుగవలసిన యీసభ కొలిపాకనుండి ఖమ్మంమెట్టుపురమున సమావేశము కానున్నది. పూర్వపు సమావేశములకంటె యీ సమావేశమునకే ప్రజలు అధికముగ విశ్వసించుటకు సందేహములేదు. జోగిపేట దేవరకొండ సమావేశముల కంటె యీ సమావేశముల కెక్కువ ప్రాముఖ్యము గలదు. ఇట్టిపరిస్థితులలో ప్రస్తుతసమావేశమునకై యావదాంధ్రులు శ్రద్ధవహించి సభ జయప్రదముగ జరుగునట్లు తగినవిధముల సహాయపడవలసియున్నది. ఈసమావేశము యావదాంధ్రుల యభివృద్ధికై నిర్ణయింపబడినదికాన నాయకుల మనసుగాని, మతమునుగాని ... ఇట్టిమహాజనసభ నిజాంరాష్ట్రములోని ప్రముఖ పట్టణములలో నెన్నదగినది ఖమ్మంమెట్టు. గొప్పవర్తకస్థలము. ఖమ్మంమెట్టుపురమున జరుగుట మరియొక విశేషము.

ఖమ్మంమెట్టుపురమున యందలి ... శ్రీమంతులును వ్యాపారస్థులును వర్తకులును ... కాలమునందు జరుగనున్న యాంధ్రమహాసభ ... పాటు నిజాంరాష్ట్ర వర్తకమహాజనసభకూడ జరుగునని ... యేయుండుల తమకు సిద్ధాంతులచే స్వీకృతమగుటయేగాక తాలూకావర్తకులందరు నీసభా సమావేశమునకు వర్తకాభివృద్ధికై యనుకూలమైన మార్గము లాలోచించుటకును, ప్రభుత్వమువారు వాణిజ్యాభివృద్ధికై చేయుచున్న మహోపకారములకై వారికి కృతజ్ఞతతెలుపుటయు, యింకను అవసరములగు సంస్కారములకై ప్రభుత్వమువారిని యాచించుటయు, మొదలగు నెన్నిటికో సహకారిగా నుండగలరు. చిన్నగ్రామమగు తిప్పర్తి యందు యింతకు ముందు సంవత్సరము క్రిందటనే జరిగినప్పుడు విజ్ఞానమునందు దినదినాభివృద్ధినందుచున్న మన రాష్ట్రమున, అందుగొప్ప వర్తకస్థలమగు నీపట్టణమున యీసభ జరుగునట్టి యోగ్యముఖ్య మహా సమావేశమునకు పంపవలసినవసరము లేదు ఎందువలననో మారాష్ట్రసోదరులు యీసమావేశమునకు శ్రద్ధవహించుచున్నారు. ఈ ప్రయత్నముగ తిప్పర్తి గ్రామమున యిట్టిమహాజనసభ సమావేశము కానున్నది. తెనుగుజనవేల్పుగారు ఇతరచోటులకై వారెంతయో సహాయము చేసియున్నారు ... యొక్క గొప్పకార్యముగాను వర్తకప్రముఖులగు శ్రీయుతులు శ్రీరామవరపుయ్యగారు, మేళ్లచెరువు రామయ్యగారు, అరవపల్లి సత్యనారాయణగారు, రామనరసయ్యగారు, తనుల ప్రార్థయ్యగారు, సుగ్గలపురుషోత్తముగారు మొదలగు ప్రముఖులు యిట్టిమహాసభ పెట్టిన దిగ్విజయముగా జరుగుటను అందునకై యెంతయోకాలపరిశీలనవేదికసమావేశమునిర్వహించుటయు మరియొకవిశేషము. తెలుసుకొనవలసినది ప్రత్యేకమైన మిగిలియున్నది కనుక త్వరగా ప్రస్తుతముపయోగించుచున్న యాహ్వానసంఘమువారితో సంప్రదించి కార్యసన్నాహము లనుమను గాక! ఆహ్వానసంఘ సహాయ కార్యదర్శులగు శ్రీయుతసుగ్గల తేజోలింగముగారు విధియుక్తి శ్రద్ధవహించెదరు గాక. —

యామా రామనరసయ్య సూర్యాపేట

ఆంధ్రమహాజనులకు హెచ్చరిక

రాబోవుచున్న మార్చి నెల ౯, ౧౦, ౧౧ తేదీలయందు ఖమ్మంమెట్టునందు ఆంధ్రమహాసభయొక్క తృతీయసమావేశము జరుగనున్నది విఖ్యాతన్యాయవాదులు, ఆంధ్రభాషాభిమానులును, నల్లగొండజిల్లానివాసులును అగు మ. రా. శ్రీ, పులిజాల వేంకటరంగరావుగారు అధ్యక్షులుగా నియమింపబడిరి వీరు యువకులు, ఉత్సాహవంతులు దేవరకొండయందు జరిగినద్వితీయసమావేశమునకు ఆహ్వానసంఘాధ్యక్షులుగా నున్నవారు. రాష్ట్రముయొక్క అన్ని సమస్యలగూర్చి బాగుగా తెలిసినవారు. ఇట్టి సమర్థులగు అధ్యక్షులవలన సభ జయప్రదముగా జరుగగలదనిన నమ్మకముగలదు

సభజరుగుటకిక మూడువారములే గడువుకలదు. మహాసభజరుపుకొనవలసిన కాలము రెండుసంవత్సరములనిమ్మట ప్రభుత్వమువారు దయతలచి లభించినది కనుక ప్రేక్షకులు అధికసంఖ్యాకులు ప్రతినిధులుగావచ్చి ప్రస్తుతము మనలయెదుటనున్న సమస్యలగూర్చి తీర్మానములు గావించవలసియున్నాము. ప్రపంచమునందేకార్యమునకైనను ఐకమత్యమే బలము మనమందరము ఏకమై మన అవసరములగూర్చి తీర్మానించిన ప్రభుత్వమువారికి తెలుపుకొనిన ఆకార్యము సఫలమగును. కనుక దేశీయసోదరులు ఇట్టి అమూల్యావకాశమును వాడుకొనవలయును గాక!

ఇక సనాతనమహాశయులకొక విన్నపము. మహాసభవలన సంఘసంస్కారములకు ఆచరణయోగ్యములు కావని యెంచుటమే పొరపాటు. కొన్ని సాంఘికవిషయములగూర్చి సనాతనులకును సంస్కారులకును అభిప్రాయభేదములుకలవనుట సత్యమే అయినను బహుజనాభిప్రాయము ఆచరణయోగ్యము. సనాతనులు తమ అభిప్రాయములు వెల్లడించుటకు మహాసభయందు చెప్పుటకు లేదు వారు అధికసంఖ్యాకులు మహాసభకు ప్రతినిధులుగావచ్చి తమ అభిప్రాయముల వెల్లడించి తమకనుకూలముగనే తీర్మానములు చేయుంచుకొనవచ్చును. సభయందు వారు ... దేశము నష్టపోవునని ...

మహాసభయందు తీర్మానింపవలసిన విషయములెన్నియో గలవు. ... విద్యాభాగమును సంస్కరించవలెనని కోరుచున్నారు. ప్రస్తుతము యీవిశ్వవిద్యాలయమునందు మాతృభాషాభివృద్ధికై జరుగుచున్న ప్రయత్నములు ప్రశంసనీయములు ... ఆంధ్రభాష యందే తరగతులన్నియు జరుపవలయునని మనము తీర్మానించవలసియున్నది. ... ప్రభుత్వమువారు ... బాలబాలికల అభివృద్ధికై మన ... సూచనలను గావించవలసియుండును

మనయందెన్నియో సాంఘికదురాచారములు గలవు వానినికాలానుసారము తొలగించుట అత్యవసరమైయున్నది. ఇక మనకు ఆర్థికమాంద్యముకూడ కలిగినది. ఋణబాధ హెచ్చుచున్నది వడ్డీరేట్లుకూడ తగ్గలేదు. పన్నులభారము తగ్గుటలేదు గ్రామపంచాయితీలులేవు. తాలూకాబోర్డులందు సంఘములందు ప్రతినిధులఎన్నికలులేవు. ఇట్టిచోట్ల పూర్తిగా తొలగలేదు సరియైనవైద్యసహాయములేదు. కనుక పైవిషయములగూర్చి మనముసమావేశమైబాగుగనాలోచించి మన అభిప్రాయము దయామయులగుప్రభుత్వమువారికి విన్నవింపవలసియున్నది.

కనుక ప్రతిగ్రామమునుండికూడ ఒకరైనను ఖమ్మమునందు జరుగు ఆంధ్రమహాసభకు ప్రతినిధిగా రావలయునని కోరుచున్నాను.

గం. ర.

నిజాంరాష్ట్ర తృతీయాంధ్ర మహాసభ

ఆహ్వానసంఘము, ఖమ్మముమెట్టు

ఇదివరకు ప్రకటించబడిన విరాళములు ౧౫౫౩

హుజూరునగరము (రు. ౨౦)

మ. రా. శ్రీ	బోయినపల్లి వెంకటరామారావుగారు వకీలు	౫
,,	జి. రామచంద్రారెడ్డిగారు వకీలు	౩
,,	కొంచపల్లి లక్ష్మీరావుగారు, జాగీరుదారు, తహసీల్	౨
,,	బోయినపల్లి సీతారామారావుగారు	౧
,,	కోదాటి లక్ష్మీనరసింహారావుగారు వకీలు	౧
,,	నారపురాజు సీతారామచంద్రరావుగారు పట్వారి	౧
,,	డి. రామనాథముగారు	౧
,,	పాలవాయి సత్యనారాయణగుప్తగారు వర్తకులు	౧
,,	కామిశెట్టి నరసయ్యగుప్తగారు	౧
,,	పెండ్యాల రామకృష్ణయ్యగుప్తగారు	౧
,,	బాపుగారు	౧
,,	టి. జి విశ్వనాథముగారు	౧
,,	పెండ్యాల రామకృష్ణయ్య గుప్తగారు	౧

కందిబండ, తా॥ హుజూరునగరు (రు ౧౨)

,,	నారపరాజు వేంకటరాఘవరావుగారు దేశపాండ్యా మిరాందారు	౫
,,	వేంకటరామారావుగారు దేశపాండ్యా జమీందారు	౫
,,	దేవరశెట్టి సత్యనారాయణగుప్తగారు	౨

గణపవరము తా॥ హుజూరునగరు (రు, ౪)

,,	కొండపల్లి సీతారామరావుగారు దేశపాండ్యా	౨
,,	కోదాటి వెంకటప్పారావుగారు దేశపాండ్యా	౧
,,	జాబిశెట్టి రామయ్యగారు	౧

గరిడేపల్లి తా॥ హుజూరునగరు (రు ౪)

,,	తడకమళ్ల వెంకటపల్లిరావుగారు, దేశముఖు	౨
,,	కొమ్మరాజు రామచంద్రరావుగారు కరోడ్గిరి నాకాదారు	౨

పలివెంప తా॥ హుజూరునగరు (రు ౪)

,,	తడకమళ్ల వేంకటరామారావుగారు దేశముఖు	౨
,,	బక్కంగుల సుబ్బయ్యగారు మాలిపటేలు	౧
,,	కంభంపాటి కృష్ణయ్యగారు వర్తకులు.	౧

కీతవారిగూడెము (రు ౪)

,,	మామిండ్ల కనకరత్నముగారు పట్వారి	౧
,,	కీతానరసయ్యగారు మాలిపటేలు	౧
,,	మాకా లక్ష్మయ్యగారు, గుత్తేదారు	౧
,,	... మర్గయ్యగారు, కొత్వాలి పటేలు	౧

తాళ్లమల్కాపురము తా॥ హుజూరు నగరము (రు ౬)

,,	తడకమళ్ల రంగరావు దేశముఖుగారు	౨
,,	వేంకటశేషగిరిరావు ,,	౨
,,	పోతుగంటినరసయ్యగారు వర్తకులు	౧
,,	నల్లూరి హనుమయ్యగారు	౧

సూర్యాపేట (రు, ౫౧)

,,	గవ్వా అమ్మిరెడ్డిగారు వకీలు,	౫
,,	కోదాటి లక్ష్మీనరసింహారావుగారు వకీలు	౫
,,	పి. వేంకటకృష్ణయ్యగారు ,,	౫

,,	వి. రాఘవరెడ్డిగారు వకీలు	3
,,	కొమరగిరి నర్సింగ రామచంద్రరావుగారు	3
,,	డాక్టరు గవ్వా మురహరిరెడ్డిగారు	౨
,,	అమరవాది వేంకటనరసయ్యశాస్త్రిగారు	౨
,,	కప్పగంతుల సాంబయ్యశాస్త్రిగారు	౨
,,	యామా రామశర్మయ్యగారు వర్తకులు	౫
,,	హైందరుశేర్ పెద్దోళ్ళయామాలక్ష్మయ్య, అప్పలగోపయ్య, భోనగిరి శంభయ్య, మోతుకూరి పర్వతాలు, వీరవెల్లి రామయ్య, కెంపటి అప్పయ్య, రుద్రం రాజయ్య, ఆరవపల్లి లక్ష్మినరసింహము, భువనగిరి నరసయ్య, నకిరేకంటి అప్పయ్య, చిల్లా వీరమూర్తి గార్లు	౧౪
	సెనుబాను తాలూకా మాన్యాపేట (నం. 3)	
,,	తడకమళ్ల సీతారామరావుగారు దేశముఖు దేశపాండ్యా	3
,,	మట్టపల్లిరావుగారు దేశముఖు దేశపాండ్యా	౨
	మొత్తము	౧౦౫
	సదరు మొత్తము	౧౬౫౯

పై విరాళములను ఔదారభావముతో నొసగిన దాతలకును, నాసహాయ కార్యదర్శిగారితో పర్యటనచేసి పరిశ్రమించిన శ్రీయుత తడకమళ్ల వేంకట శేషగిరిరావుగారికిని, సహాయకార్యదర్శులగు శ్రీయుత వేంకటకిషన్ గారికిని కృతజ్ఞతావందనముల నర్పించుచున్నాను

ఆ జీడికంటి రామారావు,
ఆహ్వాన సంఘాధ్యక్షుడు

అధికారులారా, జీతములను తగ్గించుకొనుడు

ఈసంవత్సరము ఇంతవఱకు పన్నులమాఫీ సాగలేదేమి తెలియక రైతులనగుమేము చాలతొందరలో నున్నాము మాఫీ యెంతఅవునోకాని ప్రస్తుతం పట్వారీలకు ,,నాలాయి పయివారాయి'' అనేతక్తా తహసీల్ నుండి వ్రాయగలందులకు హుకుంయిచ్చినారు. నమూనాలో భేదసాదలక్తే భేదమేమి లేదు. కాని తఖ్తావ్రాయుక్రమ మిదియట గ్రామ ములోయేరైతునకైతే మాహాకొరు అప్పనమ్మడో వారిని హిస్సెఅవ్వల్ లో వ్రాయవలెనట భూమి యెవరికైతే యెంతవరకు అమ్మరో అంతవరకు అప్పుపట్టనివాండ్రను హిస్సెదొవ్వములో వ్రాయవలెనట. అయితే యీఅవ్వల్ నువ్వంకల్సి పునాసపన్నులో నాల్గవ భాగమువకన్న యెక్కువరయితుల చేర్పకూడదట దీనిభావమేమో యెవరికిబోధపడుటలేదు ఆతఖ్తాలో అరైతునకు మక్కలు, జొన్నలు, పెసలు, ఆముదాలు, వులవలు యెన్నియెకరములు, యెంతపంట, ఎంతనిస్తి యేమి, అప్పు యెంత మొదలగు ఖానాలతోనున్నది. ఈతఖ్తా గ్రామములో ని ప్రతిఆసామి విషయమై వ్రాయగలందులకు హుకుముయిచ్చినచో యెంతయోబాగుండును పునాసపన్నులోని నాల్గవభాగముమట్టుకే వ్రాసినచో మిగతి దర్ఖాస్తులగల సర్కారువారికి తెలియుటెట్లు?

గత మూడువత్సరములనుండి మహాఘనత వహించిన ప్రభువుగారు రైతు బిడ్డలపైనజాలిన్ప్రేమ ఆహారము ఈ సంవత్సరము అసలుపంటలకే లోటు.ఆందులోధరలులేవు కావున యిప్పుడుకూడ మాఫీయివ్వనిచో రైతులు బాగుపడుట అసంభవము ఆదాయవ్యయ పట్టికవలన మాఫీ సాధనయే అగపడనట్లు తోచుచున్నది. రైతులనుద్ధరించుటకై ప్రభుత్వాధికారులను వేతనములో సగముభాగము తగ్గించుకొని పోషించకూడదా? రైతు బాగుపడినగదా అంతయు బాగు

పి. లక్ష్మణరావు

కేముడిచర్ల ఎట్టిచాకిరీ

ఈగ్రామము మధిర తాలూకాలోనిది. సమీపమున రేంజాజంలాపురంమను వాడుకలో ఒక ఆడవిగలదు. ఆ ఆడవికి నాయబ్ అమీన్ సాహేబు, మొహరీరుసాహేబు, సారేదార్ సాహేబు, యేడుగురు చౌకీదార్లు ఒకహజరీజవాను కలరు. జంలాపురము ఈగ్రామమునకు సౌకర్యములులేనిదగుటచే దప్తరముసహా నాయబ్ అమీన్ సాహేబు మొహరీరుసాహేబు హాజరుజవాను యీగ్రామములో వుందురు. కొత్తపాతెమిగ్రామములను శివరము ఈగ్రామమునకుటచే అచ్చట పోలీసుదారుగారును యీగ్రామమువందే నివసించుచుందురు

నాయబు అమీన్ సాహేబు మొహరీరు సాహేబులను ఉదయము ౧౦ గంటలలోపున ఒక్కొక్కరికి సుమారు ౨౫—౩౦ కడవలనీళ్లు అంట్లుతోముట యిల్లువూడ్చుట, ఆష్ట్రీలు వగైరాలు కడుగుట, కారం, మసాలా నూరుట వగైరా పనులన్నియు స్త్రీ మనబోర్లు వంతులవారీగా చేయవలయును. చెప్పినవేళకు పనులుకాక ఆలస్యమగుచో అధికారులకు కోపము ప్రతిఫలమెప్పటికిని కోరరేను ఎప్పుడైన ప్రతిఫలము ఏదైనకోరితచో. ,,సర్కారీమాన్యము లెంతకిచ్చారు?'' అంటూ ఇన్స్పెక్టరులమాత్రము వెలగ అయిదారు మూళ్లు తయారుచేసియిచ్చినచో ఎంత కష్టమునకు ఏనాల్గవంతో మాత్రము యిస్తాగుంటారు ఇంతకుమించి మరేదిన్నమైన ప్రతిఫలమును కోరినను ఫలమునూన్యము అగ్రహారము మాత్రము వృథ

ఈ ౧౩౪౪ ఫసలీలో ఎట్టిచాకిరి గష్తినుఠించి మహాకమే మాల్ తేమీద్ సర్క్యూలర్ వెలిసిగె నాల్గుకారిగను బి హుకుంజారితయి నిషాన్ (౭) మిసల్ నిషా (౯౫/౯౬, వ గరిశిత ఫసలీలో నే గసవ్యచునంచి తెలిమికేస హుకుంలో దొరాతుల్లోకనుతే ప్రతిఫలము లేనందా ఎట్టియింపకూడదని వున్నది ఆటువంటిగష్తి యిప్పటి కేవలం అక్షరమాత్రమే. కావున మ. ఘ. వ. నిజాం ప్రభుత్వవారు లు ఎట్టిచాకిరీల విషయమై తరుచర్య తీసుకొని పల్లెటూర్ల ఎట్టివాండ్లబాధల నివారించగలరని యాచించుచున్నాను

ఇట్లు
ప్రజా సేవకుడు.

సమకాలికాభిప్రాయములు

గాంధిగారి గ్రామపునరుద్ధరణ

సుభేదక్కన్ పత్రిక మెచ్చుకొనుట

సుభేదక్కన్ పత్రికా సంపాదకీయములోనిట్లు వ్రాసినది. — ,,హిందూదేశములోని పల్లెటూళ్లను సంస్కరించి అచటివారి అభివృద్ధికి తెచ్చుటకై గాంధిగారు గట్టిగా పనిచేయుచున్నారు. వారిప్పుడు కొన్ని గ్రామములను బాగుచేసి కష్టమైన బాధ్యతలు దూరమయినవని చెప్పవచ్చును. కనుక నే వారిప్పుడు గ్రామపునర్నిర్మాణమున కుద్యుక్తులయియున్నారు

గాంధిగారిప్పుడు గ్రామ పరిశ్రమలను లేవదీయుటకే కాక గ్రామాభివృద్ధికి తగుమార్గము లెన్నియో ఏర్పాటుచేయ యత్నించుచున్నారు ఇది రాజకీయమున కేమాత్రము సంబంధించినది కాదు వీరి యుద్దేశ్యము కర్షకులు పనివాండ్రు శాంతముగాను, సుఖముగా బ్రతుకవలెననియే

గ్రామపునరుద్ధరణ సంస్కరణముల కొఱకు అధమపక్షము ఒక కోటిరూపాయలు అయినను కావలయునని అంచనా వేయబడినది. కాని వారిప్పుడు (౨౦౦౦౦౦) యిరువదిలక్షల రూప్యములతోనే ఆరంభించదలచినారు వారిప్పుడు గ్రామోద్ధరణకొఱకు ఎల్లప్పుడు ప్రయత్నించు పల్లెటూరివారి యందాదర్శనగల వారితో సంప్రతించుచున్నారు వారి యుద్యమము ప్రజలకు చాల లాభకరముగా నుండగలదని అందరు తలంచుచున్నారు.

గాంధిగారి కార్యకర్త్వములో యీపని జరుగనున్నపుడు విజయముతప్పదు కొన్నిరోజులలోనే ఈ యుద్యమము ప్రబలి అందరికి క్షేమకరముగానుండును. కనుక హిందూదేశ సేవాభిలాషులందరు గాంధిగారికి తోడ్పడెదరుగాక.

పట్టభద్రుల సంఘము

,,ఈసంవత్సరము ఆదివారు నెలాంతమున హైదరాబాదులో దేశసంస్కరణ కుపకరించు పెక్కువిషయములు చర్చింపబడినవి. కొన్ని దొరతనమువారివల్ల కొన్ని ప్రజలపక్షమున జరిగెను. వీటిలో ముఖ్యముగా పేర్కొనదగినది ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టభద్రుల రెండవసమావేశము ఈసమావేశము విజయవంతముగా నెరవేరినను, మేముకొన్ని సూచనలు చేయుట అసమంజసము కాదు ఈరాష్ట్రములో ఉస్మానియా విశ్వవిద్యాలయమువు పట్టభద్రులే కాక వివిధవిశ్వవిద్యాలయముల పట్టభద్రులెందరో గలరు. దేశసంస్కరణమునకు విద్యార్థులందరు ప్రయత్నించవలసియుండును. అట్టియెడ ఉస్మానియా పట్టభద్రుల సంఘమున్న వివిధవిశ్వవిద్యాలయముల పట్టభద్రుల సంఘము నేర్పరచి దేశముయొక్క బాహ్యాభివృద్ధికొఱకు ప్రయత్నించిన యెంతబాగుగానుండును! అట్లుచేయుటకున్న యీప్రత్యేక విశ్వవిద్యాలయముల పట్టభద్రులు ప్రజాభివృద్ధికి తోడుపడుదురు ఇతర విశ్వవిద్యాలయముల విద్యార్థులకు ఆటంకము కలుగదు కనుక యీప్రత్యేక విశ్వవిద్యాలయముల పట్టభద్రుల సంఘమును పట్టభద్రుల సంఘముగా మార్చిన దేశమునకెంతయో తోడ్పడును కావున ఉస్మానియా పట్టభద్రులు దీనిని విచారింతురుగాక (రహబరె దక్కన్)

హైదరాబాదు వ్యవసాయ మార్కెట్లు

,,హైదరాబాదువంటి వ్యవసాయ దేశములో వ్యవసాయపు మార్కెట్లు యెంతో ఆవశ్యకములు. బీదరైతులకు తమధాన్య మమ్ముకొనుటలోను, అవసరసమయములలోను, విక్రయించుటలోను ఆంకడీధరలు తెలియక నష్టపడుచుందురు రైతులు మొదటినుండియు దారిద్ర్యము చేతను యితర కారణముల చేతను బాధపడుచున్నవారు, వారిధాన్యమును నమ్మకమైన ధరలకు కొనుటకు వారికెన్నో బాధలు. రైతులు అమ్ముకొనుటకే మార్కెట్లు లేనందున రైతు తమపంటలను ఆవేళకు వచ్చిన ధరకు అమ్మివేయవలసి వచ్చుచున్నది. ఆలాగుగాక రైతు తమ ధాన్యమును నమ్ముకొనుటకై ప్రభుత్వమువారు మార్కెట్లు యేర్పాటుచేయుట సర్వజనహితమే

ఈలోపము గ్రహించియే దొరతనమువారు వ్యవసాయపు మార్కెట్లను ఏర్పాటుచేయుటకు సహాయము చేయ సంకల్పించిరి. ఈ మార్కెట్లు స్థాపించుటకు చట్టము తేవలసియుండెను.

౧౩౪౩ ఫసలీ యీచట్టము సాందేశు. హైదరాబాదు, జాల్నా, గుల్బర్గా, లాతూరు మొదలగు నగరములలో పెట్టబడును. ముఖ్యముగా వాణిజ్య ప్రదేశములలో అనగా వరంగల్లు హింగోలి, ఔరంగాబాదు, రాయచూరులలో యీచట్టము అమలులో పెట్టబడినది. ప్రచారకుల నియమించు విషయము విచారింపబడుచున్నది. మార్కెట్టుకమిటీ సభ్యులు ౧౩౪౩ సాలునుండి తమ్మునా పనిచేయుచున్నారు. ప్రజలు చాల సంతోషముగా నున్నారని తెలియుచున్నది కర్షకులందరు దీనినుండి తగిన లాభము పొందుదురుగాక యని మాకోరిక. ''

(సుబహె దక్కన్)

ఏమి ఆశ్చర్యము

ఇంగ్లీషుభాష యొక సులభమైన పద్ధతితో త్వరగా నేర్పబడును. రెండుమాసములలో చిన్నకథలు తప్పులులేక వ్రాయుటకు రెండుసంవత్సరములలో ఇంగ్లీషు పత్రికలు మాట్లాడుటకును వ్రాయుటకును, చదువుటకును నేర్పబడును. నేర్చుకొనువారికి తెలుగు వ్రాయను,చదువను కొద్దిగా వచ్చియుండవలెను. తొమ్మిదిసంవత్సరములు గలిగిన బాలురు బాలికలుకూడ నేర్చుకొనగలరు. ప్రొఫెసర్లు, వకీళ్లు, మ్యాజిస్ట్రేట్లు మొదలగువారు యోగ్యతాపత్రికలు యిచ్చియున్నారు. తక్కిన విషయములకు క్రిందివారితో మాట్లాడవచ్చును. లేదా వారికి వ్రాయవచ్చును:—

ఎం. ఏ. దాసు.
నెం. ౬౫౧ ఇల్లు, ఇమాంబావిడి.

కావలెను: మంచి, చదువుకొన్న, పలుకుబడిగల స్త్రీలును, పురుషులును ఏజంట్లుగను ఆర్గనైజర్లుగను పనిచేయుటకు కావలెను. మంచిజీతము (నెలకు రూ. ౨౦—౫౦) లేక కమీషను యియ్యబడును. మంచిదనము త్వరగా దరఖాస్తు పంపుకొనుడు. లేదా క్రిందివారితో పగలు ౧౧ గం. మొదలు ౧ గం. వరకు లోపల మాట్లాడవచ్చును:—

Chief Organiser, The Tropical Insurance Co., Ltd., Badruddin Building, NizamShahi Road, Hyderabad-Dn.
Imperial.

నీటితొట్లు

మావద్ద గట్టివియగుతొట్లు ఎంతవి కావలెనన్న అంపిదొరుకును.

వెల నరసము.

దిదక్కన్ పెయింటర్సు
యమ్మెల్లిబయిర్ బిల్డింగు
హైదరాబాదు దక్కన్

శిస్తుకుభయపడి పడావడుంచుము

మరి మా పొలములెందునకుబీడు?

(సీరపాణి)

ఇప్పుడు అధికారులు వానకాలపు తనకీచేయు సమయము. ఈయేడు వానలు సమయానుకూలముగా లేకపోవుటచే చెరువుకుంటలనేకములు నిండక, కొల్వలంను సహారవంతమైన తరీభూములు చాలవరకు పడావయున్నవి. కొన్ని చెరువుకుంటల తూము మొగట నేలనుండి దూరప్రదేశమందు బావులచేత సేద్యమగుటగలదు. అధికారులు ఇదిచూచి దూరమున పంటయుండ, మొదటపడావయుండుట నిష్కారణమని ప్రభావత్సూచన జాల్సు వ్రాసి, జమాబందీలో పొంతముసీస్తులు వసూలుచేయవలెనని వ్రాయుదురు. కాని నాస్తవమున దూరమున సాగవుటకుచెరువుకుంటలలో నీరుండుటకే యితరము గానుండును.

౧. వ్యవసాయకులందరకు చెరువుకుంటలక్రింద బావులతో తరీసేద్యమెందుకు చేయగూడదని అధికారుల ఊహ గాబోలు! కాని కొన్నిచోట్ల చెరువుకుంటలవెనక క్రొత్త బావులుద్రవ్వుటకు అనుకూలమగు స్థలముండదు. కొన్నిభూములందుఅడుగున బండలుండును. ఇకకొన్ని తలములయందు నేల చౌకగానుండి, దరినిలువక బావితవ్వుటకు కూలుచుండును. బావిత్రవ్వుటకు, దాని రాతకట్టడమునకు ఎంతయోడబ్బు కావలెను. అదృష్టవశాత్తున గట్టిదరియుండి, పుష్కలముగా నీరూరే బావిలభించినను, మోటకు ఎద్దుమనుష్యులు కావలెను. ఇటుల కష్టపడి, సేద్యముచేసుకొన్నను, దానిక్రిందిపొలమునకు చెరువునీరు పారినను పొందున్నను, సర్కారీయాధారము నీరుపారినదని కరణమో లేక గిర్దావరో వ్రాసి పొంతముకిస్తు వసూలుచేయుదురు:

౨. కొన్ని చెరువుకుంటలకు మిట్టభూములు, వంపు భూములు, కుంటిమిట్టలు మొదలగు అనేక కారణములుండి, సమయానుకూలముగా వానలులేక పడావయుండును.

3. బంకోబస్తువారు ఏర్పాటుజేసిన ఆధారమొకటి ఆ పలాపొలము రెండవకుంటనుండి సేద్యమగును ఏర్పాటుకుంట నిండినను దానిక్రింది తరీసేద్యము గాకుండుటకు మిట్టవంపులు లేక సమీపదూరములు అనుకారణము లుండవచ్చును.

౪ కొన్ని కంపునేలలు వేరయాధారముల జాలునుండి సేద్యమై కొంతకాలము నీరులేనప్పటికి ఎడతెగని తేమయుండుటచే పైరంతక కొంతపండును మిట్టనేలలు నీరుయొక్కక ఎక్కువనీరు తొందరగా యింకుటచే దుర్భిక్షకాలము [illegible] హాంగాంలో ఆనేల సేద్యము గాక, అయినప్పటికి వారము రోజులు నీరుతెరుకకయితే పైరెండి పాడైపోవును.

౫. ఒకచెరువులోపల, ఇంకొకకుంటక్రింద పొలముండును. ఏదేనమో వానబడి చెరువునిండి కమపొలము మునిగిపోవునేమోయను భయముచే రైతుచెరువులోపల సేద్యముచేయుడు. అతడూహించినటుల చెరువునిండి తరీనేల పడావయుండుటచే పడావదండుగ పడవేయుదురు. ఇకసేద్యమైన పైరు చెరువునీటిలో మునిగిపోయిన అతనియనష్టమెంతయు

౬. పసులగల వ్యవసాయకులు వేరయాధారముల క్రింద, ముందుగావరి నారుపోసుకొని బుతువువాటినపిదప చెరువునిండగనే అచాను అతనిపొలములో నాటుబెట్టుకొనును. ఇకకొందఱు చెరువువెనక పొలమును బావి యాధారముండి ముందుగా సేద్యముచేయుదురు బీద రైతులనేల వారిమధ్యన బీడుపడియుండును తమపరి చెరువునిండినను దిక్కులేని బీద రైతు పొలమునకునాదేలే వనము పడావయుండును.

౭. చెరువుకుంటలు మొదలగువానిక్రింద కొన్నినేలలు ఇసుకపాతేనేలు, గరుసు నేలలు, పలుగురాళ్ళనేలలు. ఇకకొన్ని గడ్డిమాను మొలచిన చౌడునేలలు, బారిరేగళ్లు మొదలగునవి యుండును. కొన్నినేలలు యెక్కువ వానలు పడినప్పుడు ఫలించును కొన్ని అతివృష్టి అయినయెడల అక్కడికిమనుష్యులు పశువులుపోవుటకు వీలులేనంత బురదయగుటచే [illegible] కొన్ని నేలలందు వానలెక్కువగుటచే [illegible] యుండును [illegible] పశువులు దిగబడిన నేల [illegible] ఆనేల సేద్యమునకు [illegible] వ్యవసాయ [illegible] కల్గియుండును.

౮. బుతు సమయమునందు వ్యవసాయకునికేగాని, అతని [illegible], అతని జీతగాండ్రకు, లేక [illegible] బాలలవారికి, పశువులకులేదా అతనిబుణదాతకు, ఏమాపదగలిగినను అతడు సేద్యమాపివేయునప్పుడు [illegible] [illegible] [illegible]

[illegible] కాలమునందు [illegible] కొన్ని [illegible] గ్రామాధికారులు లేక పలుకుబడిగల వ్యక్తులు [illegible] గల శిస్తుకట్టుటకు [illegible] నేలలు పడావయుండుట [illegible].

వ్యవసాయకుడు ప్రభుత్వమువారి పన్ను దక్కించుకొనవలెనని తనపొలము పడావయుంచడు. పైనూహించిన కారణములేవైన యుండవలెను. కావున సర్కారీయుద్యోగులు రైతు నిష్కారణముగా పడావయుంచినాడని పట్వారీ గిర్దావరువ్రాసిన వ్రాతలనే బలపరచక మరియు పక్కల స్థితిగతులననుసరించి పరిశీలించవలెను.

రైతు నేల పడావయుంచుటచే అతనికి తిండిలేకపోవుటయు, మరియు పైరులేనందున సాహుకారు అప్పులివ్వక పోవుటయేగాక, తలియుమింతి యిట్లు మొదలగువాని పెక్కి క్రిందికొనును. ఇట్టిస్థితిలో ప్రభుత్వమువారు నున్ననినేలలకు శిస్తువేయుటచే రైతుమరింత క్రుంగిపోవును. ఇప్పుడు అధికారులు సరియైనతనఖీ చేయకపోవుటచే రైతు జమాబందీ తర్వాత ఎంతయో వ్యయప్రయాసలభరించి మురాప చేయవలసివచ్చును. అప్పుడు పైఅధికారులు తమ యుమాల్యకోరలను వృద్ధిపరచుటకు సహింపక, బీదల దీనాలాపములు కొన్ని వినుచు కొన్ని నిరాకరింపవలసివచ్చును. కావున విపత్పరంపరతరంగములకొనరీకుచున్న వ్యవసాయకుని ఉద్ధరించుటకు ఇదే సమయము.

బచ్చన్నపేటలో కిస్తులు చెల్లలేకుండుట

(విలేఖరి)

బచ్చన్నపేట చ ౧౪—౨—౪౪: —

కాలగానము

నేటికి పునాసపైరులెల్ల కోతలై విత్తనములసిద్ధమైనవి కానిఫలముయింతశూన్యమని వ్రాయుటలేదుకాదు. అబిపైరులు కూడ కోతలుజరుగుచున్నవి. ఫలితము పునాసకుతోసాటని యెంచవచ్చును. రక్షిపై మాత్రము యిప్పటు మంచిగా వచ్చుచున్నవి. యింగ్లీషు యెట్లుండునో తెలియజాలదు.

అబి పునాసకిస్తు

ఈజాగీరు గ్రామములో అబిపునాసకిస్తు ఒకేసారి చెల్లించుటచారముపూర్వమునుండియే జరుగుచున్నది కాబట్టిఆదేశీయ గాయికొనుపు కాలమునకుకూడా ఒకేసమయమున శిస్తు చెల్లించుటకు యీ ౧౦—౧౨ రోజులనుండి గ్రామము మాలిపట్వారీలు బాధపెట్టుచున్నారు కానిఇతరఖాల్సా గ్రామములందు చెల్లించుతేదులందు చెల్లించెదమనుచున్నను యీసమయమున నే చెల్లించుమనినిర్బంధించుచున్నారు. గతవత్సరమందుమాఫీ నొసంగి యిచ్చినసర్కారుహుకుంప్రకారము యీకిస్తులందు మూసాబుకతరీయందు బేవ [illegible] యిచ్చుచున్నారు. ఇట్లుమాఫీయిచ్చుచున్నను రైతులనుండి శిస్తు వెళ్ళుట నష్టముగానున్నది.

రాకపోకలు

నగరమునుండియీ గ్రామముజాగీరు దారులకు అలీజనాబునవ్వాబుయినరా మొద్దిన్ ఖాన్ సాహెబ్‌గారు ౧౧—౨ తేదిన దయచేసిరి. బలవంతముమోటారుకారులో యేతెంచిరి రైతుల మొఖలితులనుగైకొనిరి యీగ్రామమునకు ముఖ్యమైనచెరువువెనక నుంచు ౧౦౦ యెకరములతరీభూమి నేలమునుంచి నేలయిపాడుబడునట్లు మునుముట్టాయిచేసి బీదలనుంచి, యితరగ్రామస్తులకు యివగా యిందుయెంతతరీభూమిలేదో వారలను ఇప్పించమని జాపించి తిరిగి౧౨—౨—౧౩౫౩ఫసలీ వుదయము ౧౧ కు నగరము వెళ్ళిరి. వీరికిపూర్వమే యీ మహాల్లాకు జాగీరు యింతేదము గాయున్న (బ. ఏ.) రాఘవేంద్రరావుగారు, మహాసుబాగా యున్న మీరు మహామ్మదు మూసాసిమాలిసాహెబ్ గారు యిచ్చి తనయింతెజాములు చేసి ౧౨—౨—౧౩౫౩ నాడు హంగిన గరము వెళ్ళిరి. మరల ౧౧—౨—౫౩ తేదినాటికియీ నేలము భూమినిగురించివచ్చెదరు

దుండగము

యీగ్రామవాసియగు తెనుగుపట్టెమల్లయుకారాగారమందున్నాడెను ఒకసారివాడుయీగ్రామమువచ్చినట్లర్ కోరాగారపవాని కారాగారమునుండివెళ్ళిపోదురచెల్లిదేవాలయమునందునిచ్చియున్నాడని అతనిభార్యనుబలిగించికొనిపోయి హైద్రాబాదు[illegible]. అచటికిపోయినతమడతనిభార్యను చూపించమని ఆస్త్రీఅడుగగానే వాడుచెడ్డప్రసంగములుచేసెను వెంటనేఆస్త్రీగ్రామమునకువచ్చి కేకలువేయుగా గ్రామవాసులు, రక్షకశాఖవారుఅతనిపట్టుకొని చేరియాలసబ్ యిన్స్పెక్టర్ గారియొద్దకుతీసుకొనిపోయిరి. ఇప్పుడు అతడు సుఫిజన్ గారు మాల్ గురించితీసుకొనివెళ్ళియున్నారు కార్యాయము కమిల్ కాలేదు.

స్థానిక వార్తలు

మిస్టర్ ఐజకు గారు

పూనావ్యవసాయ కళాశాలలోని పరిశోధకులగు వీరు ఒకప్రభుత్వమువారిఆహ్వానముపై ఒకవారముకొరకువచ్చియుండిరి. వీరుహిమాయతుసాగరు,సంగారెడ్డి, పటంచెర్వు మొదలగుచోట్లనున్న వ్యవసాయక్షేత్రములను పురుగువలన పంటలకునష్టముకలుగుచున్న గ్రామములను వెళ్లిచూచిరి. వీరు మనవ్యవసాయశాఖకుకొన్ని ఆలోచనలనుయియ్యనున్నారు. దానిసంగ్రహము ప్రజలకుతెలియుటకై త్వరలో ప్రకటింపబడును.

ఉస్మానియా పట్టభద్రులసంఘము

ఈసంఘముయొక్క శాఖయొకటి మహబూబ్‌నగర్‌లో స్థాపింపబడియుండెను. మరియొకశాఖబీదరులో నటీవల స్థాపింపబడినది. ఇతరప్రదేశములలోగూడానెన్నోశాఖలు స్థాపింపబడనున్నవి.

మరియొక క్రికెటుపోటీ

౨౩,౨౪ ౨౫ నవంబరు తారీఖులలో చెన్నపట్టణము, హైదరాబాదు ఈరెండుప్రదేశములజట్లు క్రికెటుఆటలలో పోటీచేయనున్నారు.

క్రొత్త మార్కెటు

ఇప్పుడు నిర్మించబడుచున్న క్రొత్తమార్కెటుయొక్క ప్రారంభోత్సవము డిసెంబరు నెలలో జరుగునని తెలియుచున్నది.

పురపాలక సంఘము

జాగీరుదార్ల పక్షమున (౧). రాయమహబూబ్ మోహనలాలు గారును, (౨)సయ్యదుమహమ్మదుయజఫరుఖాన్ గారును, సాహుకార్ల పక్షమున (౧) పన్నాలాలుగారును సభాసదులుగా ఎన్నుకొనబడినారు.

పోలో ఖేలనము

ఎజిరుట్ కప్పు పోలోఆట, బోల్లారములోని పోలో మైదానములో ౨౬వనంబరునుండిఆరంభమగును.

శ్రీలక్ష్మి పండ్లపొడి

యీపండ్లపొడి పండ్లనుపరిశుద్ధము చేయుటయేగాక అన్నివ్యాధులుపోగొట్టును. నొప్పులు, వాపులు, చీము కారుట వగైరాలను చాలమంచిది. అన్నిచోట్లనుదొరుకును. ధారామిా, రెండుతరహాలువున్నవి. పొట్లాం ౧కి. ఒకఅణా ఒక సొంవాడినమీాకితెప్పును. పి. యల్. నారాయణ్ అండుకో. నోలుయేజంట్లు, క్రిందు కమీషన్ యేజంట్లు, తూపుబజారు, హైదరాబాదు.

యాదగిరిగుట్ట

బి. హనుమంతరావుగారికి స్వస్తి

యాదగిరిగుట్ట దేవాలయ సంబంధమగు యాజమాన్యము బి. హనుమంతరావుగారినుండి మార్చి, కమిటీస్వాధీనమైనందున, రావుగారినుండి కమిటీవారికి జాజుజా ఛార్జి యిప్పించుటకై రా ౨౮ తారీఖు యేర్పరచి భోనగిరి తహస్సీలు దారుగారు కమిటీసభ్యులుసహా గుట్టవద్దకు వచ్చిరి. మొదటనే నోటీసు పంపించియుండినను, ఏకారణమువలననో హనుమంతరావుగారు రాలేదు.

తహస్సీలుదారుగారు కమిటీసభ్యులగు వారవింహారెడ్డి, కిష్టయ్యగార్లను, పూజారి రాధాకృష్ణమ్మగారి పెద్దయగు సీతారామయ్యగారిని వెంటనుంచుకొని దేవాలయ సంబంధమగు నగనుపైకము కల్లా పెట్టెపయికము. వెండివస్తువులు, విగ్రహములపై నలంకరింపబడు నగలు, వంటపాత్రలు, యితర సామానులు మొదలగు అన్నిటికీ షెహాదతులను బిలిచి అదివరకుండిన హనుమంతరావుగారి మహరు చీటీలను తీసివేయించి తహస్సీలుదారు గారియొక్కయు కమిటీ మెంబర్లయొక్కయు దస్కతులుగల చిటీలు వేయబడెను.

దేవాలయపులెక్కలు అదివరకు వ్రాయుచుండిన నరసింహారావుగారివద్దనుండు లెక్కలనోట్లు కరలు, చిల్లర సామాను స్వాధీనము చేసికొనిరి.

హనుమంతరావుగారి తమ్ముడగు కొండలరావు ప్రతేదేవాలయపు మంత్రసములుగా తీసుమీద పనిచేయుచుండిరి. వారిస్వాధీనములో తాళము వేసియున్న గదితాళపుచెట్టి తీసివేసి క్రొత్తచీటీ వేసిరి. అనాడు ఆయన ఏకారణమువలననో అచ్చట నుండలేదు.

ఆనాడు హనుమంతరావుగారు భోనగిరిలోనో ఎచ్చటనో ఉండియే రాకపోయిరని కొందరనుచున్నారు. నిజము దేవునకెరుక! వీరికి తహస్సీలుదారుగారు మరల నోటీసు పంపిరి.

౧౯ దైనాడు యిచ్చటి మన ప్రధానమంత్రిగారి సంబంధికులగు గొప్పవారు స్వామిదర్శనార్థము వచ్చిరి. కమిటీవారును తహస్సీలుదారుగారును వచ్చి ఏర్పాటులు చేసినారు.

ఇచ్చటనుండి వారు జీడికల్లు స్వామిదర్శనార్థమై వెళ్లెదరట.

జీడికల్ శ్రీ వైష్ణవ తదియారాధన కైంకర్యము

జీడికల్లు శ్రీరామచంద్రస్వామివారి యుత్సవము ప్రతి సంవత్సరము కార్తీకమునందు మొదలుకొని బహుదినములు జరుగును. ఉత్సవమునకు సేవించుటకై దూరదేశములనుండి విచ్చేయు శ్రీవైష్ణవులకు తదియారాధన నడుపుచుండిరి. వరంగల్ వాస్తవ్యులగు శ్రీమాన్ రంగాచార్యులుగారు భగవద్భాగవత కైంకర్యము ... బహుళ ౩ మొదలు ... వరంగల్ జిల్లాలోనిది జీడికల్లు గ్రామములోను ... తదియారాధన ... శ్రీవైష్ణవులు ... వర్ణాశ్రమభేదములేక ఈ అన్నదానము జరుపుచున్న విషయము ... శ్రీమాన్ గారి అన్నదానమునందు ... శ్రీవైష్ణవులు ... తదియారాధన మేమజాలి ... స్వోదరపూరణ ... ధనార్జనము చేయుచున్నటుల తెలియుచున్నది ... అన్నదానమునకై అందరు ... పూర్వకముగు వాటికై ... శ్రీమాన్ ... రంగాచార్యులుగారికొసంగిన యీతదన్నదానము దినదినాభివృద్ధియై తమద్రవ్యము సార్థకము కాగలదని నమ్మెదను.

ఇట్లు

వీరవల్లి నృసింహాచార్యులు, నిజాంరాష్ట్రాంధ్ర ప్రథమ శతావధాని, మడికొండ

వ్యవసాయశాఖ క్రిమిశాఖలో సంస్కరణ

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు నిరీక్షించగా, పూసాలో వ్యవసాయపరిశోధన ఇన్స్టిట్యూటుకు సంబంధించిన ఇంపీరియల్ యింటమాలజిస్టు (క్రిమిశాస్త్ర పరీక్షుడు) అగు పి. వి. ఫ్లెచర్గారు హైదరాబాదునకు వచ్చి వారముగో జులుగడిపిరి. వారు హిమాయత్సాగరులో పశువులకు సంబంధ స్థలము చూ. ప్రధానపరిశోధన స్థలమును సందర్శించి పరిశోధనస్థలమును, పటు క్రొత్త గ్రామాభివృద్ధిక్షేత్రమును తనిఖీచేసిరి. వారు మహబూబునగరము జిల్లాలో కర్నూలుకు ... పిలిపించుకొని పోయిరి. అక్కడనుండి ఇందూరుపాలమును. ఆజిల్లాలో కొన్నిగ్రామాలలో అముదపు పురుగును చంపుటకై చేయబడు ఉద్యమమును చూచిరి. అంతేకాక వారు మెదకుజిల్లాలో జొన్నపంటకు తగిలిన పురుగులను చూచుటకై అక్కడి కొన్నిగ్రామములకుపోయిరి. ఇప్పుడు వ్యవసాయశాఖవారు క్రిమిశాఖను సంస్కరించుకొనుటకై విజతుగారిని కోరినారు. వారి వేదిక త్వరలో వెలువడును. అప్పుడు దానియొక్క సారాంశము ప్రజలకు తెలియుటకై ప్రకటింపబడును.

మద్యపాన మహాపిశాచ

సోదరులారా!

కల్లుసారాయము ల త్రాగుటవలన సత్యోకలిగి మనుష్యుడు సమస్తమునకు ... ...

శ్లో॥ శుకశ్చైవ పికశ్చైవ హనుమాంశ్చ విభీషణః।
కర్ణంచ మంథికర్ణంచ యుక్తేతే పానవంశ్చ ॥

అనగా త్రాగినవాడు ముందు చిలుకవలెను ... పిదప కోయిలవలె పాడును ... వానరునివలె ... విభీషణునివలె ... త్రాగివచ్చినవారందరకు తెలిసినదేయగుచి. ... మదమెక్కి ... పడిపోయి ... త్రాగుబోతుల లో ... త్రాగుబోతులలో ... వారివారి ... చెప్పనక్కరయేలేదు. వారికి త్రాగివెలి నేకోల్పినమాటలు ... కొట్టబూటలే ... త్రాగినవాడు ... తాను బావిలో పడినదియు ... ఎగడు బట్టయూడిపోయినదియు గానడు. ... శుద్ధవస్తువులయందు ... సారాయము విషముకంటె చెడ్డ ... త్రాగినవానితో రక్షమకంటె ... త్రాగుబోతు ... ... త్రాగుబోతువానిభార్య ... కావున భార్యపుత్రులు ... విడిచివెళ్లుటయో? మరణించుటయో? ... త్రాగుటవలన మాశరీరమునగల బలము క్షీణించును ఆయుష్యము తగ్గును ... ...

పాటిబండ్ల వేంకటసుబ్బయ్య చౌదరి

నగరములోనికి దిగుమతులు

౧౩౩౩ వ ఫసలీ అబాను నెలలో జిల్లాల నుండియు, దక్షిణ యిండియానుండియు దక్షిణ యుత్తరదేశములనుండియు యిక్కడ హైదరాబాదునగరములోనికి (సికింద్రాబాదు కంటోన్మెంటునుకలిపి) దిగుమతియైన ధాన్యముల వివరములు క్రిందయొసగబడియున్నవి. ఏ మణుగుల పల్లాలలెక్కలో నియబడినది:—

ధాన్యములు	జిల్లాలు	దక్షిణఇండియా	ఇతరదేశాలు
గోధుమలు	౫౬౮౯౪	౨౦౧౫౪	౩౯
గోధుమపిండి		౨౩౬.౨౧౦	
పప్పు	౨౭౬౦		
బియ్యము	౧౭౨౫౭	౧౭౯౭౧౦	
జొన్నలు	౮౮౯౮	౪	
మినుములు	౧౩౦౯		
శనగలు	౨౨౨౭	౭౬౦౧౦	
నెయ్యి	౬౭౨౪	౮౧.౨౧౦	
తేయాకు	౪	౨౯౨	
చక్కెర		౮౭౫.౨౪	౧

ఆదిసెట్టు ... ... నగరము లోనికి ... రాలేదు.

అగ్గిపెట్టెలకు బహిష్కారము

ఇండియాప్రభుత్వము వారు సుంకము ... అగ్గిపెట్టెలపై ... దేశమునకు ... ప్రభుత్వము వారు వాటిని ... పరముకొరకు ... ప్రకటనకై యుండవలెను.

మ. ఘ. వ. నిజాంసంస్థానపు రైల్వే

ప్రకటన

క్రిస్మస్ మరియు క్రొత్తసంవత్సరపు సెలవులు, ౧౯౨౮ ౨౯

తక్కువ చార్జిబర్ను టిక్కెట్లు

౧౯౨౮ డిసెంబరు ౧౮వ తేది శుక్రవారము మొదలుకొని ౧౯౨౮ డిసెంబరు ౩౧వ తేది సోమవారము వరకు రెండురోజులుకలిపి ఈరైలుపై లోకల్ బుక్కింగుతోను త్రూబుక్కింగుతోను మొదటి, రెండవ, మూడవ తరగతుల టిక్కెట్లు క్రింద చెప్పబడిన ఛార్జీలకీయబడును:—

మొదటితరగతి మరియు రెండవతరగతి... మామూలుగా ఒక ప్రయాణమునకగు ఛార్జీయు, ఇంకను అందులో మూడవవంతున్న.

మూడవతరగతి అన్నిబండ్లలో మామూలుగా ఒకప్రయాణమునకగు ఛార్జీయు, ఇంకను అందులో మూడవవంతున్న.

అయితే అథమపక్షము క్రిందియంత మొత్తమునైన నుండవలెను.

	రూ—అ—పై
మొదటితరగతి	౧౭—౧౩—౦
రెండవతరగతి	౮—౭—౦
మూడవతరగతి అన్నిబండ్లలో	౩—౩—౦

రిటర్ను టిక్కెట్లను కొనువారు తిరిగివచ్చు ప్రయాణములు ౧౯౨౯ జనవరి ౧౮ వ తేది లోగా ముగించవలెను.

ఇతర వివరములకును, ఇతరరైళ్లపైనిచ్చు తగ్గింపు విశేషాంశములకొఱకును స్టేషనుమాస్టర్లనుగాని ఈక్రింది దస్కతుగలవారిని కోరుడు.

సికింద్రాబాదు
౨౦ అక్టోబరు ౧౯౨౮

ప్రజ్ఞాపక
డి. బి. ప్రైవరు
చీఫ్ కమర్షియల్ మేనేజరు

గోలకొండ పత్రిక
శ్రీ భావనామ సం॥ కార్తీక బ॥ ౧
గురువారము

రాయచూరుమాత్రమేకాదు

రాయచూరు ప్రాంతములో క్షామము సిద్ధమనుభయము, అధికముగా వ్యాపించుటచే దయామయులగు ప్రభుత్వమువారు ఆ ప్రాంతమును క్షామమునుండి తప్పించుటకు మార్గములు వెంటనే ఆలోచించుచున్నారని ఒకస్థానికపత్రికకు తెలియుచున్నది. రాయచూరులో యెంతహీన పరిస్థితులేర్పడినవో అంతహీనపరిస్థితులు ఇతర తెలింగానా ప్రాంతములలోకూడ గలవు. ముఖ్యముగా కరీంనగరము మొదటపేరొ్కనుటకువచ్చుచున్నది. భూమ్యాదాయశాఖా కార్యదర్శియగు టాస్కరుగారు కరీంనగరములో దౌరాకుపోయినపుడు వారిదౌరావిషయమై చుట్టుప్రక్కల యెన్నెన్నిపల్లెటూళ్లలో దెలిసెనో అన్నిపల్లెటూళ్లనుండియు రైతులుయేకష్టమునుగాని లెక్కసేయక వారివెంటబడి యీసారిభూమిశిస్తుల తగ్గించిననేగాని బ్రతుకజాలమని దరఖాస్తులను సమర్పించుకొనియున్నారు. గతసంచికలో మిరియాలగూడెం తాలూకా రైతులు టాస్కరుగారికి పంపుకొనిన మొఱ ప్రకటింపబడియున్నది. నల్లగొండజిల్లా యావత్తును యిదేస్థితిలో నున్నదనవచ్చును. మహబూబునగరు ప్రాంతమునుగూర్చి చెప్పనేవనిలేదు, అక్కడి ముఖ్యాదాయపుపంట నష్టమైనది. ఈ సంచికలో స్థలాంతరమున మాడేపల్లిపరిస్థితులు దెలుపబడినవి. ఈ ప్రాంతము లన్నియు ప్రభుత్వమువారినుండి భూమిశిస్తుల తగ్గింపు ఆజ్ఞకై యెదురుచూచుచున్నవి

ఈ అన్నిచోట్లలోను పంటలునష్టమే. పంటలేకాదు అనేకచోట్లవ్యవసాయమునకు అంగమైన పశువులకుగూడ నష్టమేర్పడినది. కాబట్టి దయామయులగు ప్రభుత్వమువారు రాయచూరుతో పాటు యితరప్రాంతములనుగూర్చిగూడ ఆలోచించవలెను.

ఇతరసంస్థానములలో కొన్నింటిలో ఆర్థిక దుస్థితిని దాటుటకై అధికారులజీతములు తగ్గింపబడినవి. తలచినచో ఆ ప్రభుత్వములు ఎక్కువవున్న విధించి ఆదాయవ్యయములను సరిపెట్టుకొనియుండవచ్చును. అట్లుచేయకపోవుట రైతులకుకష్టములు కలుగరాదనియేగదా! [illegible] ఆర్థికమంత్రివర్యుని సామర్థ్యముచే ఆర్థిక సుస్థితి మనప్రభుత్వమువారి ఆదాయవ్యయములను తారుమారుచేయలేదు. [illegible] మనప్రభుత్వమువారు రైతులకు [illegible] లక్ష [illegible] వేలరూపాయిలవరకుభూమిశిస్తును మాఫీచేసి నతర్వాతకూడ వ్యయముపోను [illegible] ధారణముగా యితరప్రభుత్వములకులేనంత మిగిలినది. ఇట్లు మనప్రభుత్వమువారి ఆర్థికస్థితిసంతృప్తిగానున్నపుడువారుఈసారికరువు [illegible] స్థితులలో రైతులభూమిశిస్తులను [illegible] తగ్గించుటకు సంతోషముతో పూను [illegible] ఇప్పటికే [illegible] పెదేండ్లకిందట ధరలు హెచ్చుగానున్నపుడు ఏర్పరచిన హెచ్చుజీతములు — బ్రిటిషుయిండి యాలోకంపు అధికమైనజీతములు ఆర్థికదుస్థితిలోకూడ మార్పుకలిగినందువలన — వాటిని తగ్గించుటకు అవకాశముగలదని ఈసారి ఆదాయవ్యయపత్రమునందు ఒప్పుకొన్న ఆర్థికశాఖామాత్యవర్యులు ఆతగ్గింపులను ఆచరణలో పెట్టువిషయమై నిర్ణయించుటకు యిదితగినసమయము. కాబట్టి ప్రభుత్వమువారు వెంటనే రైతులనిప్పుడాయతను కాపుటకై వారిపైనదుపన్నుభారమును ఉదారముగాతగ్గించి, యిందువలనకలుగులోటును నూరురూపాయలకు పైబడిన జీతములలో తగ్గింపునకు తగినవిధాన మేర్పరచుకొనిభర్తీచేసికొనవచ్చును.

జమీన్ రైతుల గోల

(నెల్లూరు వెంకట్రామానాయుడు)

అయ్యో! ఈబాధలాకు ఎవ్వరించలేమురా ॥ ఓరయ్యో!॥
దెబ్బలాంటి జమీన్ పద్ధతి – గొప్పనమింగేస్తున్నాది॥అ॥
ఒకపక్కన పన్నుల భారం
ఒకపక్కన జప్తులఘోరం
ఒకమాట రైవా, కొంపగోడీ–సకలంపోతున్నదిరాబాబో ॥అ॥
జమీందారుని జబర్‌దస్తీ
నకిలి నౌకరుల పన్నులకుస్తీ
పగలు రాత్రి వేపుకతింటూ– పొడుకేస్తున్నదిరా బాబో ॥అ॥
పంటలుండా నే అపలేకున్నా
పాలవలో వే పసలేదన్నా
కండాకపోయిన వత్సరమైనా–పన్ను బకాయి తప్పదుబాబో॥అ॥
బిడ్డకు జానెడు గుడ్డాలేదు
గొడ్డుకు పరి మెడు ముంధాలేదు
గిద్దెడునూకల భత్యంతో నే–బిడ్డా మేకా పోషించాలెరా॥అ॥
చెరువుకట్టల మట్టేలేదు
చెప్పుకొందా తే నోరేరాదూ
అట్టినయము పొందెదమంటే–అంతావారిదె రాజ్యంబాబో॥
శిస్తుకుదగ్గ భూమే లేదు ॥అ॥
భూమికిదగ్గా విస్తే కాదు
కామనూడదని పేచిపెడితే–కాపుర మేచాలని య్యరుబాబో॥
— జమీన్ రైతు ॥అ॥

అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు దిగ్విజయములు

అసెంబ్లీ యెన్నిక

బ్రిటిషుయిండియా శాసనసభయగు అసెంబ్లీకి యెన్నికలు యీసారి యున్నంత ఉత్సాహకరముగ యిదివరకెన్నడును జరిగియుండలేదు. బ్రిటిషు ప్రభుత్వమువారు శ్వేతపత్రమందు నిర్ణయించిన రాజ్యాంగమును ఇండియాప్రభుత్వమువారు కాంగ్రెసుపై దాడిసలిపి దానిని అణగద్రొక్కుటకు చేసిన కఠినశాసనవాది నిర్బంధవిధానమును ప్రజలకెవ్వరికిని సమ్మతముకాదనియు, భారతీయప్రజలందరు కాంగ్రెసుయందే విశ్వాసము గల్గియున్నారనియు — బ్రిటిషుయిండియా ప్రభుత్వముతో కాంగ్రెసువారు సవాలుచేయుటకై యీసారి యెన్నికలలో పాల్గొనుటచే వోటర్లలో నూటికి ౭౦ మంది వంతున తమవోటింగుహక్కును వినియోగపరచినారు. అధికారులు ఫలితములతెల్పిన అన్నిచోట్లను కాంగ్రెసు అభ్యర్థులే గెల్చినారు.

మద్రాసురాష్ట్రమందు నవంబరు ౧౧వ తేది యెన్నికలు జరిగెను. [illegible] ఫలితములను అధికారులు ప్రకటించినారు. ఇప్పటిలోను కాంగ్రెసువారు నిలువబెట్టిన అభ్యర్థులకే జయము కలిగినది. ఉద్యోగపదవులు అర్జమే ముఖ్యముగా [illegible] [illegible] ఫలితములు యీదిగువ [illegible].

ప్రదేశము	వోట్లు	
మదరాసు నగరము	సత్యమూర్తి (కాంగ్రెసు) ౧౭౩౫౧	దివానుబహదర్ రామస్వామి మొదలియారు (జస్టిసు) ౯౬౫
మద్రాసు హిందూ రతీయ వాణిజ్యశాఖ	సామి వెంకటాచలం చెట్టి ౪౪౫	సర్ షణ్ముగం శెట్టి (ఇండిపెండెంటు) ౬౬౫
చెంగల్పట్టు–దక్షిణ ఆర్కాటు	[illegible] దలియారు [కాంగ్రెసు] ౧౯౧౩౪౮	సి. నటేశ మొదలియారు [జస్టిసు] ౩౩౬౮
ముత్తూరు ట్టూర చంగాల్ పట్టు	[illegible] [కాంగ్రెసు] ౩౮౭౩	గణపతిప్రసాదసింగు [కాంగ్రెసు వేషధారి] ౭౩౦
పశ్చిమతీర జిల్లాలు	సామ్యుయల్ ఆరన్ కాంగ్రెసు ౧౦౯౦౧	ప్రభాకరన్ తంపన్ ౧౩౯౦
హైదరాబాదు	సర్దార్ గోవిందసింగు [కాంగ్రెసు] ౫౧౬౦	రాయ్ ఉమానాథ్ బాలి ౪౭౩౦
పేషావరు	ఖాన్ సాహెబ్ [కాంగ్రెసు] ౭౯౭౭	రాజా హైదర్‌ఖయన్ ౧౫౧౯ రకస్తాపు ౧౦౩౭
తంజావూరు తిరుచునాపల్లి	టి యస్. యస్. రాజన్ [కాంగ్రెసు] ౧౩౦౯౪	రాజాబహదర్ కృష్ణమాచారి ౩౦౩౫ వేణుగోపాల చెట్టియారు [జస్టిసు] ౫౪౫
గుంటూరు నెల్లూరు	యన్. జి రంగా [కాంగ్రెసు (పోటీ కంటె రంగాగారు ౯౦౦౦ ఓట్లెక్కువ)	రావుబహదర్ రామయ్య చౌదరి
బీహారు	యం యస్ అన పటేల్ (కాంగ్రెసు వేషధారి) (౬౯౫౭)	౯౦ జాగ్ — ౭౪
అలహాబాద్–ఝాన్సి	శ్రీప్రకాశ్ (కాంగ్రెసు) ౯౩౦౩	రామేశ్వర్ ప్రసాద్ ౩౭౬
నాగపూరు	అభ్యంకర్ కాంగ్రెసు ౭౧౧౬	బి. యస్. మూన్జె [వేషధారి] మరియు హిందూమహాసభ కలిసి ౨౪౩౧
లక్నో	మోహన్‌లాల్ సాక్సెనా [కాంగ్రెసు] ౪౯౪౪	విహార్‌సింగ్ [స్వతంత్ర] ౧౪౩౩
గంజాం విశాఖపట్టణములు	వి. వి. గిరి (కాంగ్రెసు) ౧౯౯౭౧	బి సీతారామరాజా ౯౩౧
గోదావరి కృష్ణా జిల్లాలు	కే నాగేశ్వరరావు–కాంగ్రెసు ౭౭౪౪౭	వేమూరి సుబ్రహ్మణ్యం–సనాతనిస్టు ౧౪౩౮
మధ్యరాష్ట్రము ఉత్తరభాగము	సేత్ గోవిందదాసు–కాంగ్రెసు ౯౭౩౧	సర్ హరిసింగ్ గౌరు–వేషధారి ౧౭౪౬
	ఘనశ్యామసింగు–కాంగ్రెసు ౪౪౮౪	కుంజిలాల్ దూబె ౧౯౩
ఒరిస్సా	బి. దాస్–కాంగ్రెసు ౩౭౬౭	
	పండిత నిలకంఠదాసు ౨౯౦౦ విరోధము గెల్చిరి	
ఆగ్రా మహమ్మదీయ గ్రామభాగము	ఖాన్ షెర్వాని కాంగ్రెసు ౪౪౪	మహమ్మద్ ఇషా ఖ్వాజా ౫౪
ఆగ్రా — మహమ్మదీయే తర గ్రామభాగము	కృష్ణలాల్ దత్ పాలివాల్–కాంగ్రెసు ౧౫౭౧౦	పండిత్ వ్యాకయ నాథకుంజ్రు ౪౭౭౬ ; ఖ్యాలిరాం ౧౫ ; కున్వార్ గజేంద్ర సింగు ౭౪
కోయంబుత్తూరు నీలగిరులు	అవనాశలింగం చెట్టియార్–కాంగ్రెసు ౧౫౭౫౦	వరదరాజులు నాయుడు ౨౭౪౪
పాట్నా–షాహాబాదు	అబ్దుల్ నారాయణ్–కాంగ్రెసు ౪౧౪౧	రామకృష్ణ శాస్త్రి యార్ వ్యక్తిగతం ౧౩౦౯

		జగత్ నారాయణ్ లాల్-సోషలిస్టు ౯౫౩
ఉత్తర మండలము	అనంతశయనం-కాంగ్రెసు ౧౨౫౬౫	రామస్వామిరెడ్డి ౩౩౯
అస్సాము	యం. యస్. దాస్ కాంగ్రెసు ౩౬౦౧ ఓడినాడు	డి. యన్. కక్కర్ సోషలిస్టు ౬౦౯౦ గెల్చెను.
		ఏ. యన్. దత్ హిందూమహాసభ ౧౩౯౩
ఢిల్లీ—	ఆసఫాలీ—కాంగ్రెసు ౩౮౩౮	నావక్యంద ౯౮౧

శ్రీ రాజరాజ నరేంద్రాంధ్ర భాషానిలయము

రజతోత్సవ ఆహ్వాన సంఘము

ఈక్రిందివారు పై ఆహ్వానసంఘమువందు సభ్యులు:—

ఉపాధ్యక్షులు: శ్రీయుత మాదిరాజు, రామ కోటేశ్వరరావు పంతులుగారు హైకోర్టువకీలు

ప్రధానకార్యదర్శి: పరచ రంగారావు హైకోర్టువకీలు,

కార్యనిర్వాహక శాఖలు

౧. లేఖకశాఖ: ౧ శ్రీయుత పరిటేల, సూర్యప్రకాశరావు హైకోర్టువకీలు కార్యదర్శి
 ౨ ,, కొండపల్లి శేషగిరిరావు వకీలు సహాకార్యదర్శి

౨. అర్థికశాఖ: ౧. శ్రీయుత కప్పలూరు, రామచంద్రరావు హైకోర్టువకీలు కార్యదర్శి.
 ౨. ,, పీటూరు, వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి

౩. సాకార్యశాఖ. ౧. శ్రీమాన్ దూపాటి, వెంకటరమణాచార్యులు శేషాద్రిరమణకవులు తెలుగు సంస్కృత పండితులు కార్యదర్శి.
 ౨ శ్రీయుత అవంచ, వెంకటరావు హైకోర్టువకీలు స. కార్యదర్శి.
 ౩ ,, బాబు. శ్రీనివాసరావు తెలుగు పండితులు స. కార్యదర్శి

౪. సభా మందిరాలంకారశాఖ
 ౧. శ్రీయుత పాలపర్తి, సత్యనారాయణగారు కార్యదర్శి
 ౨ ,, కలండికరు, గురురావుగారు హైకోర్టువకీలు స. కార్యదర్శి

౫. వసతి నిర్వాహకశాఖ
 ౧. శ్రీయుత అవంచ వెంకటరావుగారు కార్యదర్శి హైకోర్టువకీలు
 ౨. ,, ఇనగాల, బాబురెడ్డిగారు దేశముఖు స కార్యదర్శి

౬, ఫలాహారశాఖ: శ్రీయుత ఊ రాజేశ్వరరావుగారు బి ఏ ఎల్ఎల్. బి కార్యదర్శి.
 ౨ ,, తూము, వరదరాజులుగారు హైకోర్టువకీలు స కార్యదర్శి

౭ ఆహ్వానశాఖ: ౧ శ్రీయుత జ, గోపాలరావుగారు కార్యదర్శి హైకోర్టువకీలు
 ౨ ,, జ. రాజేశ్వరరావుగారు బి ఏ ఎల్ఎల్. బి కార్యదర్శి
 ౩ , శ్రీ రత్నాకరరావుగారు బి ఏ ఎల్ఎల్. బి స కార్యదర్శి

౮ సేవాదళశాఖ ౧ శ్రీయుత తూము వరదరాజులుగారు హైకోర్టువకీలు కార్యదర్శి
 ౨. , కాళోజి రామేశ్వరరావుగారు వకీలు స కార్యదర్శి

౯ ఆహారశాఖ: ౧. శ్రీయుత పరిటేల, సూర్యప్రకాశరావు హైకోర్టు వకీలు కార్యదర్శి
 ౨. , తాంద్రప వెంకటరామనర్సయ్య వకీలు స కార్యదర్శి

మంత్రివర్గము

౧. శ్రీయుత కొలిపాక శ్రీరామరావుగారు హైకోర్టు వకీలు

౨. ,, జన్నారెడ్డి, వెంకటరామనర్సయ్యగారు ,,
౩. ,, వాక్కర్ణ మెట్టెదండి, రామకృష్ణారావుగారు ఎచ్. ఎం. డి.
౪. ,, తూము, రంగయ్యగారు వకీలు
౫. ,, ఉదయరాజు, వెంకటరంగారావుగారుదేశముఖు
౬. ,, కోమరపల్లి కోటయ్యగారు
౭. , ఎస్. రాఘవాచార్యులుగారు
౮. ,, కోటంట్ల విశ్వనాథముగారు.

అనఫీధ్వజ దినము

౧౮ డి వారు శివరాజ బహద్దరుగారి దేవిడీలో నవాబ్ మెహదియార్జంగు బహద్దరుగారి అధ్యక్షతతో పై యుత్సవము ధర్మవంతు పాఠశాలలోని బాలభటులవలన జరుపబడెను. ఆ సందర్భమున హా. అక్బరలీఖాన్ గారును. రామచంద్రనాయడు బారిష్టరు గారును అనఫీధ్వజముయొక్క యౌన్నత్యమునుగూర్చి యుపన్యసించిరి

ఖనిజశాఖా నివేదిక ౧౩౪౭ ఫ

ఖనిజశాఖయొక్క నివేదిక ప్రకటింపబడినది బొగ్గుగనులలోని బొగ్గుత్రవ్వబడినదానిలో ౨౧ వేలటన్నులకంటె హెచ్చుగా బొగ్గుతగ్గినది. పింగరేనిగనులలో తగ్గినందుకు బదులు ఇతరస్థలములలో హెచ్చినది:

ప్రభుత్వము వారికివచ్చు ద్రవ్యములో రు|౬౦౩౨ లు హెచ్చినవి మూలాదాయముల విషయములో ఆదాయము రు౧౨౩౦లు తగ్గినది సిమెంటు ఆదాయమును తగ్గినది.

ఖనిజశాఖవారు యిద్దరు విద్యార్థులకు విద్యార్థివేతనములిచ్చి భూగర్భశాస్త్రజ్ఞానము సంపాదించుటకై ధన్ బాదు పాఠశాలకుపంపినారు వీరువచ్చినతరువాత సింగరేనిగనులలో మూడుమాసములుండి అనుభవము సంపాదించవలసి యుందురు.

దారిబత్తెమునకై మంజూరు

మహమ్మద్ షేరీజాహా గారపేర రు౧౦౦౦లు కిల్లాను ప్రధానమంత్రిగారు దారిబత్తెమునకై మంజూరు చేసిరి అతి హజరత్ హాకిమునకు హకీంమూర్తజాహుసేన్ గారికి రు ౨౫ లు కిల్లానుకూడ యిచ్చిరి

దీవెనలిచ్చుట (దోఆగోయి)కై మంజూరు

దీవెనలిచ్చుటకై, మాలకల్లారు మహాపాడులు అజ్మమిన్న హాశేగము గారికి మున్ప్రధానమంత్రిగారు మంజూరుచేసిరి.

పురపాలక సంఘాధ్యక్షుడు

దీనికి అధ్యక్షులు న్యాయమూర్తి గిరిరావుగారు ఆయ్యెదరట ఉపాధ్యక్షపదవికై హా. అబూల్ హసన్ సయ్యదలీ గారును రాజాబహద్దరు వేంకటరామారెడ్డి గారును ప్రయత్నించుచున్నారు

ఉద్యోగము పొడిగింపు

గుల్బర్గా టస్పాళాల మోహనమిఘగారి ఉద్యోగకాలమును ఒకసంవత్సరమువరకు ప్రభుత్వమువారు హెచ్చించిరి.

సవరణ

౧౧-౨-౧౩౪౭ వ తేదినాటిపత్రికలో సూర్యాపేట వార్తలలో ఆర్యసమాజ పండితునికి ౧౧౦ రూపాయీలు చందా వసూలుచేసి యిచ్చినట్లు పడినది. అది పొరపాటు. రూ౧౨-౦-౦లు అని యుండవలెను.

అమరవాది వెంకటనర్సయ్య
ఉపప్రధాన్, ఆర్యసమాజ్

జీడికల్లు జాతర

జనగాము తాలూకాలోనున్న జీడికల్లు యొక్క జాతర మిక్కిలి ప్రసిద్ధమైనది. వేనవేలుగా జనులు, దుకాణములు చుట్టుప్రక్కలగ్రామముల నుంచియేకాక హైద్రాబాదునుంచికూడ నత్తురు. ఈసంవత్సరము భగవంతునికృపవల్ల అంటువ్యాధులు, ప్లేగు మొదలైన యెట్టిజాడ్యములు లేవు. ఇట్టిసమయములోసర్కారీపక్షమున ప్రదర్శనశాల (నుమాయిషు) యేర్పాటుచేయబడినది. కార్మికులు తామునేసినవస్తువులను నుమాయిషులోపెట్టి ఇనాములుపొందుటకు యిదియేమంచిసమయము. నుమాయిషులో వస్తువులుకాక మంచియెడ్లులు, ఆవులు, గుఱ్ఱములు మొదలైనపశువులకును ఇనాములు మరియు వెండికడియములు ఇవ్వబడును. వ్యవసాయ ప్రదర్శనశాలకూడ చూపబడును. కోళ్లపెంచువివరములు, మరియు తోటలవేయు పద్ధతులు సినిమామూలముగా ప్రజలకు చూపబడును.

జాతర౧౫ వ తారీఖునుంచి ప్రారంభమై ౧౯-౨౩-౩౦ తేదీలలో బాగాజరుగును.అప్పుడేనుమాయిషుఉండును. నుమాయిషుగా పెట్టబడిన వస్తువులు జాగ్రత్తగా నుంచబడును. ప్రజలకుభోజనసదుపాయములు చేయబడినవి. కాబట్టికార్మికులు, చేతిపనులు చేయువారు మరియు పశువుల యజమానులు తమతమవస్తువులను ప్రదర్శనశాలకుపంపిజయముచేకూర్చుదురని తెలుపుచున్నాము. నుమాయిషు తర్వాత వస్తువులను అమ్ముకొని లాభముపొందవచ్చును.

క్రొత్త అధికారములు

అదాలతు శెఖపీఫా (చిన్న కేసులు విచారించు అదాలతు) యొక్క మొదటి భాగమునకు ఇదివరకు ౧౦౦౦రు:వరకు దావాలువిచారించు అధికారముండెను. అది ఇప్పుడు ౧౫౦౦వరకు హెచ్చించ బడినది. శాయమునాజమునకు రు.౫౦౦వరకు ఖఫీఫా అధికారములు యియ్యబడినవి. ఇవివారికి స్వంతమగు అధికారములు కావు. అదాలత శెఖపీఫాలో వారు పనిచేయుచుండునంతవరకు ఉండును. ఇట్లని ప్రధానమంత్రి గారు ఆజ్ఞాపించినారు.

బదిలీలు

మౌ. మహమ్మదుఖాయీసా॥ జిల్లానాజం: కరీంనగరమునుండి దివానిబల్దా

మౌ. అబ్దుల్ మఖీతుఖాన్ సా॥ జిల్లానాజం మెదకునుండి కరీంనగరము

మౌ. మిర్జాహాలబేగ్ అహమదుబేగుసా॥ జిల్లానాజం దివానిబల్దానుండి మెదకు.

మౌ అబ్దుల్ ఖాలిభ్ సా॥ శాయమునాజం_జిల్లా బీడునుండి శాయమునాజం పర్భనికి.

మౌ. అహమదు మొహిద్దీన్ సా॥ పర్భనినుండి దివానిబల్దాకు.

ఇంగ్లాండు నుంచి రాక

గియాసుద్దీన్ అహమదుగారు గ్లాస్గోయూనివర్సిటీనుండి పట్టమును బొంది తిరిగివచ్చిరి.

పురపాలక సంఘము

గతసభలో మిగిలిన విషయములను చర్చించుటకు సభవారు ౨౧ వై ౧౩౪౦ ఫసలీనాడు ౪ గంటలవేళ సమావేశమగుదురు

ఖైదీలకు మెదడు సంబంధమగు జ్వరము

నగరములోని జైలులో శిక్షననుభవించుచున్న యిద్దరికిన్ని పరీక్షించగా మెదడు వారి వ్యాధివలన బాధం పడుచున్నట్లు నిశ్చయించ బడినది. వీరు వెంటనే అంటువ్యాధుల వైద్యశాలకు పంపబడినారు.

బహుమానములు

ఆబ్కారిశాఖ ... బహుమానములు ... జమాదారు గారికి ఇగని బహుమానము లియ్యబడినవి.

హాయెగాలతరపున కార్పొరేషను యెన్నికలు

నవాబ్ యార్జంగు బహదరు గారి కార్యాలయమునుండి మాకీక్రిందివి చేరినది:—

సఫాయిబల్దాకొరకు ఈక్రింది ప్రచురింపబడిన పేర్లయెన్నికొనబడ్డట్లు ప్రకటింపబడినది.

౧. నవాబుమొయినొద్దీన్ హాయగారిరఫునుంచి, అగాయారుజంగు బహదరు ౨. నవాబులుతుఫుదవ్లా హాయగారితరఫునుంచి, ధారాషాపూరుజీసా॥ ౩. నవాబుజులుకౌమీర్ ముబకు బహదరుతరఫునుంచి మహమ్మదు అబ్దుల్ అజీజు, ౪ సేటు నవాబుసాలారుజంగుబహదరునుంచి హాదీఅలీసా॥ ౫. సేటు పేష్కార్ తరఫునుంచిగుండేరావు.౬.దవులతునావపూరు జాగీరుదార్లతరఫునుంచి, రాయమును మోహనలాలు,తిరుమల్ లాలు,జాగీరుదారు ౭ జఫరుఖాను జాగీరుదారు వగైరా జావాంగీరుయారుజంగు. ౮. వర్తకులు హాముకార్లతరఫునుంచి తన్నప్పలాలుసాహుకారు.

మున్నూరు కాపుకులజులకు హెచ్చరిక

సోదరులారా !

మీసంఘసంస్కరణమువందఖిలాషులై స్థానికులును మీకులజులునగు కొందరు బహుప్రయత్నములజేయుచు "మున్నూరుకాపుకులనిర్ణయచరిత్ర"ను వ్రాయుమనినన్ను కడుగడు ప్రోత్సహించుటచే నేనునుమూడురెండునెలలనుండి తీరికయుండినప్పుడెల్లపలుగ్రంథములను శోధించి,ఆధారములనితోచిన వివిదాంశములనుసేకరించితిని. ఇంకను లభ్యమైనముద్రితాముద్రితములగు కొన్ని ముఖ్యగ్రంథములను శోధించుట, కొన్నికొన్ని స్థలములకుబోయి ప్రాచ్యలిఖితపుస్తకములను పురాతశాదికములను పరిశోధించి మాచి,నలపినయంశములు వ్రాసి ప్రతులం తీసికొని తెచ్చుట మొదలగుపనులుచేయవలసియున్నది. ఈభారమంతయు ఒక్కడుమోయుటకష్టసాధ్యము. కావున మున్నూరుకాపుకులస్థులలోని విద్యావంతులు, పెద్దలును, అన్యకులజులలో విఖ్యప్రసిద్ధచరిత్రపరిశోధకులు, పండితులు,వివిధగ్రంథావలోకనపరులు, మరియెవ్వరైనను యీ కులమునకు సంబంధించినవిషయములను చరిత్రాత్మకములగు నాధారములను వారువారెఱింగిశోధించినంతవఱకు వివరముగ వ్రాసి నాకు పంపి నాయీయుద్యమమునసహాయపడగోరుచున్నాను. అట్లు పంపబడినవివిధాంశము లతిరసావహించిగైకొని విమర్శనచేసి అవసరమైనవాటిని గ్రంథరచనయందుపయోగించు వారివారసహాయమునకు నాగ్రంథమున కృతజ్ఞతజూపుదును.

ప్రకృతము నేనుశోధించినంతవఱకు "మున్నూరుకాపు కులమనునది చిరకాలమునుండి యున్నగొప్పకులములలో నొకకులము కొంత వేనకొదవియులక్షలకొలదిజనసంఖ్యకలిగి దేశదేశాంతరములలో వ్యాపించినదొక మహాకుటుంబమువియు పూర్వమునుండియు ఘనతకెక్కినప్రముఖులగు సికులీను లెందరో కలరని యు నిష్పక్షికముగా జనువైనట్టి చారిత్రకపరిశోధన విమర్శనలచే నితరకులజులును, మతాంతరులును తగువారు గాలివార్తలకు చెవియొగ్గివిని — "పిస్సన్న చెప్పినదే వేదము" అనినరీతి అన్యథాభావము లోకమునకుస్ఫురింపజేయువట్లు వ్రాసినవ్రాతలు, తెలియనివారు మాకడ నెత్తివెనక టాయుకూతలు ఆధారరహితములగుసామెతలు, కల్పనాకథలనెడు కాటుకమేఘములన్నియు, విమర్శనమను ఝంఝామారుతముచేత మొంప శిథిలమయ్యంతనే చెల్లాచెదరైపోవుమాని, మున్నూరుకాపుకుల భానుడు ప్రకాశించునవి యుచెప్పసాహసించుచున్నాను.

దేశము, పరప్రభువులపాలై దాస్యమునకలవడిపోయినతర్వాత, క్రమక్రమముగా మీఘనకులభావములు మీయెద్ద మండితొలగిపోయి, మీపూర్వపుటౌన్నత్యమునుమఱచిపోయి. కాలగర్భమునబడి,పవులహేయములగుకట్టుకథలకుజనుమి, స్వకులచరిత్రయునకళపిపాణముభ్రాంతి. కులపవిత్రతిని విస్మరించి తెలంద, ఎన్నిమారులెండ్లపాడుమీపూర్వుల పేరిరి యార్జింపబడు చరిత్రబద్ధమైన కులనామధేయమును మాటుపఱచి, నవకల్పనాకథలకు వశగు నూతననామములదారొక్కటి పురోనుము, ధైర్యము చెడి మీలోమీరు వివిధములగు నూహనొవాల నాలగు మున్నారు,

"శ్లో॥ శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్
స్వధర్మేనిధనం శ్రేయః పరధర్మో భయావహః॥

[భ॥ అ ౩-శ్లో ౩౫]

అను పురుషోత్తముని వాక్యమునందలి రహస్యమును తెలిసికొందురుగాక !

మనరాష్ట్రమందలి యితరకులములవారందరో తమ తమ కులచంద్రములను పసిద్ధులును పండితులగువారిచే పరిశోధన చేయించి వ్రాయించుకొని వారివారసంఘములను వృద్ధిలోనికి తెచ్చుకొనుటకై పాటుపడుచుట్లు మీరునుయథార్థమగు మీ "మున్నూరుకాపుకులచరిత్ర"ను వ్రాయించుకొని, దేశదేశాంతర వాసులగు కులజులందఱును పాల్గొనదగినయొక మహాసభపూర్వకముగా. మీపూర్వపుటౌన్నత్యము నాలరిగిస్థాపించుకొని సంఘమును సంస్కరించుకొందురుగావుత యని హెచ్చరించుచున్నాను

కాలమాన నివేదిక

జనైవై ౧౯౪౮ తో అంతమగు వారము

శీతోష్ణములు

ఈవారములో వర్షము కొన్నిచోట్ల తేలికగాను, కొన్నిచోట్ల మధ్యముగాను కురిసెను. మొత్తముమీద ప్రతిజిల్లాకును సం॥ సం ౧౯ రవ అంగుళములు కురిసెను. వీనిలో అన్నిచోటలకంటె ఎక్కువవర్షము ...గా ౫.౫౦ అంగుళములును, గుల్బర్గాజిల్లాలో నరింపులో అన్నిచోట్లకంటె తక్కువగ అనగా ౦.౦౫ అంగుళములును కురిసెను. రాత్రివేళల చల్లగానుండెను ఆకాశము మాత్రము అక్కడక్కడ మేఘాచ్ఛన్నమై యుండెను..

పైరు

ఖరీఫుపైరు నిలిచియున్నది కరీంనగరము ఆదిలాబాదు, మెదకు, బీదు, పర్భణి, బీదరుజిల్లాలలో అక్కడక్కడ దానికి బాధకలిగినది. కొన్నిచోట్లలో కోతజరుగుచున్నది. గుల్బర్గా రాయచూరు, కరీంనగరము జిల్లాలలో కొన్నిస్థలములయందు ఈపైరు చాలహీనము గానున్నది.

అబిపైరు నిలిచియున్నది. కొన్నిచోట్ల నాటికోతలు జరుగుచున్నవి. కరీంనగరము. మహబూబునగరు, నిజామాబాదు, గుల్బర్గా జిల్లాలలో కొన్నిప్రదేశములలో పైరుమంచి స్థితిలోలేదు.

రబ్బీపైరు కొన్నిచోట్ల యింకను నాటుజరుగుచున్నది. మరికొన్నిచోట్ల ఎదుగుచున్నది. కొలదిచోట్లలో కలుపు తీయుట ప్రారంభమయినది. గుల్బర్గా రాయచూరులలో కొన్నిచోట్ల వర్షములింకను యెక్కువ అవసరము.

మేత, నీరు

త్రాగుటకు నీరును, మేతయు, రాయచూరులో కొలదిచోట్ల దప్ప లభించుచున్నవి. వరంగల్లు, కరీంనగరము, ఆదిలాబాదు, నిజామాబాదు. నల్లగొండ, నాందేడు, గుల్బర్గా రాయచూరు జిల్లాలలో పశువులవ్యాధి ప్రబలియున్నది.

చిల్లరధాన్యముల ధరలు

గోధుమలు	హాలీసికా ౧కి	౭-౧౦	శేర్లు
బియ్యము	"	౭-౧౦	"
జొన్నలు	"	౧౯-౧౦	"

“ఇండియాలో మలేరియావలన లక్షలకొలది జనులు మరణించుచున్నారు”—

౨౫ జూలై ౧౯౩౮ నాటి “ఫ్రీప్రెస్సు జర్నలు పత్రిక”

ప్రసిద్ధ నాయకులును, డాక్టర్లును ఏమి చెప్పుచున్నారో చూడుడు:—

బీహారు సెంట్రల్ రిలీఫు కమిటీ
(వైద్యశాఖ)
మోతిహారి
తారీఖు ౧౭ సెప్టెంబరు ౧౯౩౮
మెసర్సు. ఏ. అమీన్ అండుకో.
౧౧౪, ఫ్రీయరోడ్డు, కార్నాకు బందరు,
బొంబాయి నెం. 3. రు.

అయ్యా,
బీహారుసెంట్రల్ రిలీఫ్ కమిటీయొక్క వైద్యశాఖకు తమరుకొన్ని అమీనంతఅంటిమలేరియా గుళికలప్యాకును పంపినారు.

వీటినినేను ఉచితముగా నా సహాయకులకు పంచిపెట్టుటయే గాక, మలేరియా చికిత్సలకై స్వయముగా కూడ ఉపయోగించి చూచినాను.

ఆగుళికలు అనేకులవిషయమున. తీక్ష్ణమైన రకపు జ్వరములోను, అంతర్గతజ్వరములోను మూడురోజులలోనే జ్వరవృద్ధిని నిలిపివేసినవని మీకు నేను సంతోషముతో తెలుపుచున్నాను. దీర్ఘకాలమునుండి వేధించుచున్న మలేరియా జ్వరములుకూడ ఈమందుకు లొంగినవి.

ఈగుళికలు నాకు సంపూర్ణతృప్తి కలిగించినవి.

మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారి యూనాని వైద్యశాల (హరిబావురి) శాఖనుండి వచ్చినపనరకు తర్జుమా.
నెం. ౧౮౫ ౧. తేది 3 ఫర్వర్ది ౧౩౪౭ ఫ.
◯ యూనాని దవాఖానా శాఖయొక్క ముద్ర.
ఇందువల్ల సర్టిఫికేటు యిచ్చుటఏమనగా, ఏ అమీను అండుకంపెనివారి అంటిమలేరియా గుళికలు రోగులకు. సంబద్ధకవిషయమై జాగ్రతవహించిన తర్వాత వాడబడినవి. ఈగుళికలు చాలామంచివిగా కనబడినవి. అంతే.

దస్తఖతు/— మహమదు ఫఖ్రుద్దీనుఖాను
ఇన్స్పెక్టరు. షఫాఖానా యూనాని, హరిబావురి
మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము.

౭ ఫర్వర్ది ౧౩౪౭ ఫసలీ
హైదరాబాదు (దక్కన్)
నేను అంటిమలేరియా మాత్రలను నా సేవకులలో ఒకరిచేతను, నాబంధువులలో ఒకరిచేతను ఉపయోగించునట్లు చేసితిని.

ఇద్దరికిని మేలుఅయినది. ఈమాత్రలు మలేరియాజ్వరములో తప్పక మంచిగుణమునిచ్చును. ఆమందులో సింకోనా కలిసియున్నది. ఔషధములో దానిగుణములుచాలకరకు శుద్ధిచేయబడినవి. కాబట్టి భయము లేదు.

దస్తఖతు/-మహమ్మద్ బాకార్
మొహతెమీం, యూనాని డిస్పెన్సరీ

వ్యాసరచన,తర్జుమాలశాఖ.-ఉస్మానియావిశ్వవిద్యాలయము.
మ. ఘ. వ. నిజాంరాష్ట్రము. హైదరాబాదు— (దక్కన్)
౩౭-౩, మెహిదీబాగ్. ౭. ఫర్వర్ది ౧౩౪౭ ఫ.

నేను „అంటిమలేరియా” మాత్రలను స్వయముగా నుపయోగించినాను. నాయింటిలో మరికొందరిచేతను ఉపయోగింపజేసినాను. నేపత్యక్షముగా దాని ఉపయోగములను పరీక్షించినతరువాత ను ఆ మాత్రలు మలేరియా నివారణలో క్వైనాకంటెఎక్కువపనిచేయునవనికనుగొంటిని. వాటిలాభములలో అన్నిటికంటెగొప్పది ఏమనగా, క్వైనావలె అవి నోరెండునట్లుచేయవు, తలతిరుగుడు, చెవులలోగడియలు మొదలగువాని రక్షణములను కలుగించవు. దస్తఖతు— ఏ. హసన

అబుహైమ్మక్. టౌనుహాలు ఎదురు
రాజపుటానా, ౩౧-౭-౩౮

అయ్యా,
మీ అంటి మలేరియా గుళికలు అద్భుతములు.
మీ విశ్వాసపాత్రుడగు
దస్తఖతు/— (మిసర్సు) జె ఎచ్ హప్కింసు

పాలీక్లినిక్సు, ౨౩-౭-౩౮
ఏ అమీన్ అండుకోవారికి,
బొంబాయి.

అయ్యా,
నేను ముజఫర్పూరులో బీహారు సెంట్రలు రిలీఫు కమిటీపక్షమున వైద్యాధికారిగా పనిచేయుచుండినపుడు నేను మీఅంటి మలేరియాగుళికల నుపయోగించి చూచితిని. వాటివలన మంచిగుణము కనపడెను.

మలేరియావలన బాధపడుచున్నవారెవరు నాకు కనపడినను నేనతనికి ఈమందు నుపయోగించుటను గట్టిగా సిఫారసుచేయుగలను.

తమ,
దస్తఖతు/
యం. బి. బి. యస్.

ముజఫర్పూరు
౧౧-౭-౧౯౩౮.

ఏ. అమీను కంపెనీవారికి
౧౪౪. ఫ్రీయరోడ్డు,
బొంబాయి.

బీహారు సెంట్రలు రిలీఫుకమిటీయొక్క వైద్యశాఖకు మీరుపంపిన అంటిమలేరియా గుళికలవలన మంచిగుణము కనిపించినది. కొన్ని విషయములలో ఈగోలీలు క్వైనాకంటె మంచివని అనేక జిల్లాలనుండి చాలమంది తెలిపినారు. మా ప్రాంతములలో ఈగుళికలను విశేషముగా అడుగుచున్నారు గాన, దయ నుంచి మరికొన్నింటిని పంపగలరు.

తమ..
వైద్యసహాయ, ఆరోగ్య రక్షణశాఖ
బీహారు సెంట్రలు రిలీఫు కమిటీ

కట్టెల్మండి, హైదరాబాదు (దక్కన్)
౧౪ అక్టోబరు ౧౯౩౮.

మెసర్సు అమీన్ కంపెనీ
౧౧౪ ఫ్రీయరోడ్డు. కార్నాకు బందరు,
బొంబాయి.

అయ్యా,
మీ హైదరాబాదుఏజంటు బీదలకు పంచిపెట్టుటకై నాకు మీఅంటిమలేరియా గుళికలసీసాలను అనేకములను ఇచ్చినాడు. మలేరియాచే బాధపడుచుండువారు దానిని ఉపయోగించిచూచి మంచిఉపయోగము కలదని చెప్పినారు. దీర్ఘకాలమునుండిబాధించు మొండిమలేరియాకుగూడ నేను వాటిని ఉపయోగించిచూచినాను. వాటిఫలితము అద్భుతముగనున్నది.

అది అద్భుతమైన భారతీయౌషధమనియు,అన్నివిధముల క్వైనాకంటె శ్రేష్ఠతరమైనదనియు, నేను చెప్పగలను. సాధారణ జ్వరములలోగూడ అవి మంచిఫలము నిచ్చెను. ఇటువంటి నిరుపద్రవకరములైన మంచిమందులు కావలెనని జనులుకోరుచుండిరి. ఇప్పుడు మీమందును కనిపెట్టినవారిని నేనభినందించుచున్నాను. ఇక్కడిజనులు ఈమందును అధికముగా కొనుచున్నారు.


దస్తఖతు/ సిరాజుల్ హసన్ తిర్మిజి హైకోర్టు వకీలు
హైదరాబాదు కాంగ్రెసుకమిటీ ఉపాధ్యక్షుడు.

ధరలు
౧. అమీనుగారి అంటిగానోస్పెసిఫికు సీసా ౧కి హాలీ రూ. ౫-౦-౦
౨. అమీనుగారి అంటిమలేరియా బిళ్లలు సీసా ౧కి హాలీరూ. ౧-౪-౦
3. అమీనుగారి అంటిపయోరియా డెంటల్ క్రీము ట్యూబు ౧కి హాలీరూ.౦-౧౨-౦

అప్పుడప్పుడు వచ్చు జ్వరమును ఆపుటకు
స్త్రీలకు, పురుషులను, శిశువులకును అది

నిజముగా ఒక వరప్రసాదము

అని మేము చెప్పుచున్నాము.
ఏలననగా



పనిచేయుటలో అమీనుగారి అంటిమలేరియా గుళికలు క్వైనాకంటెగూడ తప్పక గుణమిచ్చును. జ్వరమును తగ్గించుటలో ముఖ్యముగా అన్నివిధముల మలేరియా జ్వరమును పోగొట్టుటలో అవిచాల తృప్తికరముగ పనిచేసినవి.

ఈ స్పెసిఫికుమందులో గులాంచా, చిరెటా, నీమ్, ఛాక్సీర్, కార్డామెమిసెమినా, సింకోనారబ్, కార్ట్—మొదలగు నిరుపద్రవకరములైన ఓషధులు చేరియుండుటచే స్త్రీ, పురుషులును, శిశువులును దానిని నిర్భయముగా ఉపయోగించవచ్చును. యిచ్చుటవలన చెఱుపుగలుగునను భయముగల సందర్భములలో దానిని తప్పక ఉపయోగించవచ్చును.

ఈగుళికలలో అర్సెనిక్, స్ట్రిక్నిను, అకోనైటుమొదలైనవేవియు చేరలేదు. వెల ౧౦౦ గోలీల సీసాఒకటింటికి హాలీ రూ.౧-౪-౦లు (ప్యాకింగు ఛార్జీలు, టప్పాఛార్జీలు వేరే)

మీఆర్డరురాగానే, ఒకబుడ్డినికూడ మీయింటికి పంపగలము.

ఒకడజను అంతకంటె పైబడిన సంఖ్యగల సీసాలకు ఆర్డరిచ్చుచో ప్యాకింగు, టప్పా ఛార్జీలు మేమేభరింతుము.

నోటు:— డాక్టర్లకు, మిల్లులకు, ఫ్యాక్టరీలకు, దవాఖానలకు, ధర్మసంస్థలకు కోరినచో ఉచితముగా నమూనాలు పంపబడును.

సంకోచము వలదు. అమీనుగారి ఆంటి మలేరియా గుళికలకై

మీ ఆర్డరును

అమీను అండుకో.; ఆయుర్వేద ఔషధములను తయారు చేయువారు అమ్మువారు

టెలిగ్రాం „అమీకో” కేసర్జీలు బొంబాయి,
౧౧౪ ఫ్రీయరోడ్డు, కార్నాకుబందరు, బొంబాయి 3
వారికి పంపుడుకు
టెలిఫోన్ నెం. } ౨౦౬౧౧ } ౪౨౭౭౫

బ్రాంచి — హమీద్ అహమ్మద్,
యక్సెల్సియర్ బిల్డింగు, హైదరాబాదు, (దక్కన్)

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్,

హైదరాబాదు - దక్కన్.

అన్ని తరగతుల స్త్రీల సౌకర్యార్థము మేము తగిన అర్హతగల అధికారిణియొక్క నిగరాని క్రింద ఈమధ్య మంచివర్దా యేర్పాటులతో స్త్రీశాఖ నొకదానిని ప్రారంభించినాము. తమ సొంత బ్యాంకింగు వ్యవహారమును స్వయముగా జరుపుకొనదలచియు, తగిన సౌకర్యములు లేనందువల్ల అట్లు జరుపుకొనజాలని హైదరాబాదు స్త్రీలు యిప్పుడు ఈశాఖద్వారా తమ ధన వ్యవహారములను త్వరగాను, సుఖముగాను జరుపుకొనవచ్చును. మేము చేసిన ఈ క్రొత్త యేర్పాటు హైద్రాబాదులో ఇంతవరకెన్నడుగాని చేయబడనట్టిది. అన్ని తెగల స్త్రీలు వారికి మేము చేయదలచిన సహాయమునకు మమ్ములను అభిమానించి ఈ విషయములో మా సేవవలన లాభము పొందెదరు గాక.

INDEPENDENCE

స్వతంత్రము పొందుటకు

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు
స్వతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు.

1 జీతము లేక మంచికమీషను	4 శాశ్వతోద్యోగము
2 పరంపర వేతనము	5 అందరికి ఉపయోగపడు పద్ధతులు
3. ప్రావిడెంటు ఫండు లాభములు	6. మీ జయమునకు కావలసిన వసతులు

మా విజయము స్థిరము

ఏలననగా:— మా పట్టాలు రద్దుకానేరవు.
అశక్తత లాభములు ప్రతి పట్టాకును గలవు.
స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మికప్రమాదములవలనిలాభములుగలవు.
మా నిశ్చలత్వము నిస్సందేహము.
పాలిసీలు హాలీసాణెములో నివ్వబడును.

వివరములకు వ్రాయుడు:—

ది స్టార్ ఆఫ్ ఇండియా ఏ & జీ అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(మదరాసు)

పి. యస్. శాస్త్రి,
నిజాంరాష్ట్రమునకు
డివిజనల్ ఆర్గనైజర్.

బ్రాంచి: హనుమకొండ.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్, మచిలిపట్టణము.

స్థాపితము 1923

బ్రాంచీలు: కాకినాడ, హైదరాబాదు, బెజవాడ, ఏలూరు
సబ్ ఆఫీసులు: సామర్లకోట, రాజమహేంద్రవరము,

క్రొత్త షేర్లు జారీచేయుట

అధికారము పొందిన మూలధనము　రు ౧౦,౦౦,౦౦౦
(ఇవి వాటా 1 కి రు 100 చొ॥ 10,000 వాటాలుగ విభజించబడినవి)
జారీచేయబడిన మూలధనము　రు ౧,౫౧,౦౦౦
చందా వేయబడిన మూలధనము　రు ౧౩౫,౪౦౦
వసూలుచేయబడిన మూలధనము　రు ౧౧౭,౩౫౦

ప్రస్తుతము జారీచేసిన మూలధనము　రు ౭,౪౯,౦౦౦

రు ౧౦౦లు విలువగల వాటా ౧ కి ప్రస్తుతము వసూలుచేయదలచిన మొత్తము రు ౫౦ మాత్రమే.
అప్లికేషనుతో యివ్వవలసిన మొత్తము　రు౧౦
అల్లాటుమెంటు చేసిన మూడునెలలలోగా యివ్వవలసిన మొత్తము　రు౨౦
తరువాత ఆరు నెలలలోగా యివ్వవలసినది　రు౨౦

ఈ బ్యాంకు పదిసంవత్సరములు జయప్రదముగా పనిచేసిన మీదట రాబోవు రిజర్వుబ్యాంకు షెడ్యూలులో మెంబరుగా చేరుటకును, ఆంధ్రదేశమందింకనూ యితర ముఖ్యపట్టణములలోను బ్రాంచీలను స్థాపించి వ్యాపారస్థులకు సౌకర్యములు కలుగజేయుటకును మూలధనము హెచ్చుచేయుట అవసరమైనది. ఇట్టి అవకాశమును ఆంధ్రులు ముఖ్యముగా ఉపయోగించుకొని వాటాలను విరివిగా కొనగోరుచున్నాము.

ఈ బ్యాంకు యింతవరకు గత 10 సం॥ రల పైని సగటున నూటికి నెలకు ముప్పావల వంతున లాభమును పంచిపెట్టినది. షేర్లు బరాబరిని యివ్వబడును.

వివరములు (ప్రాస్పెక్టస్సు), అప్లికేషను ఫారములు కావలసినవారు హెడ్డుఆఫీసుకుగాని బ్రాంచీలకుగాని వ్రాసిన పొందగలరు.

అపాయసూచన

అన్నముమీద అహితవు, అజీర్తి, చిరాకు, మలబద్ధకము, వీర్యనష్టము మొదలగు లక్షణములు ప్రాణోపద్రవకరమగు శత్రువు నీమీద వచ్చి పడుచున్నదని తెలుపు,

అపాయసూచనలు

వయివ్యాధులలో దేనిచేనైన బాధపడు దురదృష్టము నీకు తటస్థించినచో జగత్ప్రసిద్ధిగాంచిన మా

ఆతంకనిగ్రహమాత్రలు

సేవించి నిన్నును, నీకుటుంబమును, నీదేశమును కాపాడుకొనుము.
౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఆతంకనిగ్రహఫార్మసి,
౨౬, బ్రాడ్వే, మద్రాసు.

త్యుత్తమమైన పెట్టికెమెరా రూ ౨-౧౨-౦ లకుమాత్రమే. ఇప్పుడు అమ్మబడుచుండు కెమెరాల నన్నిటిని పోటీచేయగల క్రొత్త కెమెరా, ఫోటోగ్రాఫు విద్యనుత్వరలో నేర్వగోరువారికి నుంచిసమయము. ఒకడజను ప్రింటింగు పేపర్లు, ౭ పిలిముయక్స్పోజర్లు, దిట్టమైన లెన్సు, డెవలప్ చేయు రసాయన వస్తువులు మొదలగు సంపూర్ణ పరికరములతో. సలహా ఉచితము. వెల రూ ౨-౧౨-౦ లు టపాలు, ప్యాకింగుచార్జీలులేవు. ఒక్కసారి 3 టిని తెప్పించుకొనువారికి టపాఛార్జి లేదు. మీకు తృప్తికలుగనిచో ధరవాపసు. భారత్ యూనియన్ ట్రేడింగ్ అండుకో, పోస్టుబాక్సు నెం. ౨౩౯౪, కలకత్తా.

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంధములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
శివకంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాధ	0-1-0
చారుమీనారు	0-[illegible]
పంచముల చరిత్ర	[illegible]
హాలీకల్దారు జంత్రి	[illegible]
కొల్లు కుబాలియ్యతులు 100	[illegible]
ప్రాంసరీనోట్లు	[illegible]

వలయువార్[illegible]
గోలకొండ[illegible]

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు: ,,మేనేజరు గోలకొండపత్రిక'' హైదారాబాదు, అని వ్రాయుడు.

REG. No. [illegible]

Reg. No. M. 2185

STAMP

[illegible] G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K Balakrishna Reddy